# అభ్యుదయం

The Pride of Telugu national daily

RNI: TEL TEL /2019/12836





Wanted Reporters

తెలుగు రాష్ట్రాల్లో నియోజక వర్గాల వారిగా విలేఖరులు కావలెను

తెలంగాణ :- 9700026263
ఆంధ్రప్రదేశ్:- 9885426263



పబ్లిషర్ :ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ ఆదివారం 16-8- 2026 సంపుటి : 6 సంచిక : 187 ఎడిటర్ : ఆనంద్ రావు పేజీలు : 8 వెల : 3-00


## ప్రజల అవసరాల గుర్తించి సంక్షేమ పాలన



2లో

అన్ని వర్గాలకు న్యాయం చేయడం కోసం కృషి
స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో డిప్యూటీ సిఎం భట్టి

## దేశంలో ఎక్కడా సన్నబియ్యం పంపిణీ లేదు



2లో

- 89 లక్షల కార్డులను 2.80 కోట్లకు చేర్చాం
- బిఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారాలు మానాలు
- సంగారెడ్డి సభలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

# కీలక బాధ్యతగా ఉద్యోగ నియామకాలు

మిగతా 2లో

- ఇప్పటికే 72 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ
- గ్రూప్ పరీక్షలను సమర్థంగా నిర్వహించాం
- త్వరలోనే ఇంటర్‌నేషనల్ స్పోర్ట్స్ నిర్వహణ
- ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచాం
- తెలంగాణ రైజింగ్-2047' దిశగా అడుగులు వేస్తున్నాం
- గోల్కొండ కోట నుంచి
- ప్రజలనుద్దేశించి సిఎం రేవంత్ ప్రసంగం



హైదరాబాద్,ఆగస్ట్15(ఆర్ఎన్ఎ): ఉద్యోగ నియామకాలను ప్రభుత్వం అత్యంత కీలక బాధ్యతగా తీసుకుందని, ఇప్పటి వరకు 72 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగ నియామకాలను పూర్తి చేశామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. గ్రూప్1, గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4, మెగా డీఎస్సీ నియామకాలను విజయవంతంగా నిర్వహించి నియామక పత్రాలు అందించామని తెలిపారు. యువతకు నైపుణ్యం, ఉద్యోగాలు కల్పించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా ఐటీఐలు, పాలిటెక్నిక్ కళాశాలలను అప్‌గ్రేడ్ చేస్తున్నామని వివరించారు. గచ్చిబౌలి స్పోర్ట్స్ అకాడమీ, యంగ్ ఇండియా డిజిటల్ ఎంప్లాయ్‌మెంట్ అండ్ స్కిల్లింగ్ యూనివర్సిటీని

## భారత్‌కు ప్రపంచస్థాయి నాయకత్వ లక్షణం

- అన్ని రంగాల్లో దూసుకు పోయే తత్వం
- సత్తా చాటగల నైపుణ్యాలు మన సొంతం
- యువత ఓ గంట సమయం కేటాయిస్తే చాలు
- జనగణనలో ఖచ్చితమైన సమాచారం ఇవ్వండి
- దానితోనే దేశ అభివృద్ధి ప్రణాళికలు రచించగలం
- ఎర్రకోట నుంచి ప్రధాని మోడీ పిలుపు
- ఎర్రకోట వేడుకలకు దూరంగా రాహుల్, ఖర్గే

2లో





## చరిత్రను గుర్తుచేసుకొనే..
## భవిష్యత్తును నిర్మించుకునే రోజు

- కులం, మతం లేని ఏకైక జాతీయ పండుగ జెండా పండుగ
- ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం
- అన్నిరంగాల్లో ఎపిని ముందువరసలో నిలబెట్టే ప్రయత్నం
- విజయవాడలో జెండా ఆవిష్కరణలో మంత్రి లోకేశ్



2లో

# బలంగా పనిచేస్తేనే దేశం వేగంగా ముందుకు సాగుతుంది.

- దేశంలో తెలంగాణ కంటే మెరుగ్గా పనిచేసిన ఒక డబుల్ ఇంజన్ రాష్ట్రాన్ని చూపెట్టండి!
- డబుల్ ఇంజన్ కాదు..28 ఇంజన్లు పరుగెత్తాలె
- అన్ని రాష్ట్రాల సమాన అభివృద్ధే అసలైన దేశభక్తి: కేటీఆర్
- స్వాతంత్ర్యం వచ్చి 80 ఏండ్లవుతున్నా నేటికీ రోడ్లు, బడులు, కరెంట్ లేని ఊర్లుండుడేంది?
- దేశంలో నాయకత్వ లోపం స్పష్టంగా ఉన్నది
- ప్రపంచవ్యాప్తంగా మహాత్ముడిని గౌరవిస్తుంటే దేశంలో మాత్రం ఆయనను అవమానిస్తున్నరు
- గాంధీని చంపినోళ్లను కీర్తించడం బాధాకరం
- కాంగ్రెస్ దుష్టపాలనను ఊరూరా ఎండగడుతాం
- స్వాతంత్ర్య వేడుకల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




హైదరాబాద్, ఆగస్టు 15 (నమస్తే తెలంగాణ) : 'దేశంలో 28 రాష్ట్రాలున్నయ్. 28 ఇంజిన్లున్నయ్. అన్ని రాష్ట్రాలు బలంగా పనిచేస్తేనే దేశం వేగంగా ముందుకు సాగుతుంది. ఒక డబుల్ ఇంజిన్‌తో దేశం అభివృద్ధి చెందదు. తెలంగాణలో ఒక ఇంజిన్‌తోనే కేసీఆర్ ప్రభుత్వం అనేక రంగాల్లో మెరుపువేగంతో దూసుకెళ్లింది. తెలంగాణ కంటే మెరుగ్గా పనిచేసిన ఒక డబుల్ ఇంజిన్ రాష్ట్రాన్ని చూపించండి' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తేల్చిచెప్పారు. రెండేండ్ల తర్వాత కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని, ఆయన నాయకత్వంలోనే తెలంగాణ తిరిగి అభివృద్ధి బాట పడుతుందని

మిగతా 2లో

# రేషన్ కార్డు ఆత్మగౌరవ ప్రతీక

- పేదరికం నిర్మూలించే బలమైన అడుగు
- పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వని బిఆర్ఎస్
- రేషన్ కార్డులతో పాటు..సన్న బియ్యం ఘనత మాదే
- సంక్షేమ కార్యక్రమాలపై అసెంబ్లీలో చర్చకు సిద్ధం
- కెసిఆర్ వస్తే ఎవరెం చేశారో చర్చిస్తాం
- బిజెపి, బిఆర్ఎస్ నాణెళానికి బొమ్మా బొరుస లాంటివి
- సంగారెడ్డిలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన సిఎం రేవంత్




సంగారెడ్డి,ఆగస్ట్15(ఆర్ఎన్ఎ): స్మార్ట్ రేషన్ కార్డు అనేది కేవలం ఒక ప్లాస్టిక్ కార్డు లేదా ఉచితంగా బియ్యం పొందే సాధనం మాత్రమే కాదని, పేదరికాన్ని నిర్మూలించే దిశగా వేసిన బలమైన అడుగని సిఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఇందిరమ్మ రాజ్యంలో ఏ పేదవాడు ఆకలితో అలమటించకూడదనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ పార్టీ నాడు రేషన్ వ్యవస్థను తీసుకొచ్చిందని అన్నారు. గతంలో ఇందిరా గాంధీని మెదక్ ఎంపీగా గెలిపించడం వల్లే ఈ ప్రాంతం

మిగతా 2లో

## నెలాఖరులోగా వెలిగొండ,పోలవరం కెనాళ్ల ప్రారంభం

- వెలిగొండ నిర్వాసితులకు పెండింగ్ పరిహారం రూ.600 కోట్లు చెల్లింపు
- జలవనరులశ్శాఖ మంత్రి రామానాయుడు వెల్లడి

2లో



అభ్యుదయం
The Pride of Telugu national daily
ఆదివారం 16-8-2026

## చరిత్రను గుర్తుచేసుకొనే.. భవిష్యత్తును నిర్మించుకునే రోజు



విజయవాడ,ఆగస్ట్15(ఆర్ఎన్ఎ): ఆగస్టు 15 ఓ తేదీ మాత్రమే కాదని.. చరిత్రను గుర్తుచేసుకొనే.. భవిష్యత్తును నిర్మించుకునే రోజు అని మంత్రి నారా లోకేశ్ అన్నారు. విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య మైదానంలో జరిగిన స్వాతంత్య్ర వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం ఆయన ప్రసంగిస్తూ కులం, మతం లేని ఏకైక జాతీయ పండుగ జెండా పండుగ అనిఅన్నారు. ఎన్టీఆర్ జిల్లా తరఫున నిర్వహించిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో మంత్రి పాల్గొని.. జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ.. ఇక్కడ వాతావరణం చూశాక స్కూల్ రోజులు గుర్తుకు వచ్చాయని తెలిపారు. జెండాలు కట్టి, పోటీల్లో పాల్గొని జెండా పండుగ రోజు బహుమతులు అందుకునే వాళ్లమని చిన్ననాటి స్మృతులను గుర్తుచేసుకున్నారు. ప్రతి ఇంటి పైనా జాతీయ జెండా ఎగురవేయాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారని తెలిపారు. విద్యా రంగంలో తమ ప్రభుత్వం ఎన్నో సంస్కరణలు తీసుకొస్తోందన్నారు. పాఠ్యపుస్తకాలపై సీఎం ఫొటో, తన ఫొటో లేదని, ర్యాంకులు సాధించిన విద్యార్థుల ఫొటోలను వేశామన్నారు. విద్యను ఉపాధి రంగానికి అనుసంధానం చేస్తున్నాం. రాజధాని అమరావతికి కేంద్రం చట్టబద్ధత కల్పించింది. పోలవరం నిర్మాణం, విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ, రైల్వే జోన్ సాధించాం. అభివృద్ధి, సంక్షేమం మన ప్రభుత్వానికి జోడెద్దులు. పెద్ద పెద్ద పరిశ్రమలు వచ్చి రాష్ట్రానికి చిరునామాగా మారాయి. ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. ఇంకా ఎన్నేళ్లు ఉద్యోగాలు, ఉపాధి కోసం పక్క రాష్ట్రాల వైపు చూస్తాం? అన్నిరంగాల్లో ఏపీని ముందువరుసలో ఉంచేందుకు కృషి చేస్తున్నాం.

## దేశంలో ఎక్కడా సన్నబియ్యం పంపిణీ లేదు

సంగారెడ్డి,ఆగస్ట్15 తెలంగాణలో ఇస్తున్నట్టు దేశంలో ఎక్కాడా కూడా సన్నబియ్యం పంపిణీ జరగడం లేదని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సంగారెడ్డిలో నిర్వహించిన కొత్త స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. 3.42 కోట్ల మందికి రూ.14800 కోట్లతో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో 89 లక్షల రేషన్ కార్డులు ఉంటే.. వాటిని 2.80 కోట్లకు పెంచామని తెలిపారు. రేషన్ కార్డుల మంజూరు.. నిరంతర పక్రియ అని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ పార్టీలోని నేతలు పదే పదే అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. మేడిగడ్డ, సుందిళ్ల నుంచి చుక్క నీరు తీసుకోకుండా దేశంలోనే ఎక్కువ ధాన్యాన్ని తెలంగాణలో పండించామన్నారు. వరి కొనుగోళ్లలో రూ.90 వేల కోట్లు.. రైతుల ఖాతాల్లో వేశామని అన్నారు. ఈరోజు సంగారెడ్డి చరిత్రలోనే కాదు, తెలంగాణ చరిత్రలోనే ప్రత్యేకమైన రోజుగా నిలిచిపోనుందన్నారు. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు రేషన్ కార్డులు ఇవ్వలేదని మంత్రి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నిరుపేదలకు రేషన్ కార్డుల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చిందని వెల్లడించారు. కొత్తగా 16 లక్షల మందికి రేషన్ కార్డులు ఇచ్చామని అన్నారు. ఃఖా హయాంలో రేషన్ కింద దొడ్డు బియ్యం ఇచ్చారని.. అప్పుడు ఆ బియ్యాన్ని ఎవరూ తినకుండా కిలో రూ.10కి అమ్ముకునే వారని తెలిపారు. కాంగ్రెస్ వచ్చాక సన్న వడ్లకి రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేసి వాటినే పంపిణీ చేస్తున్నామని చెప్పారు. నాణ్యత ఉన్న సన్న బియ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## భారత్‌కు ప్రపంచస్థాయి నాయకత్వ లక్షణం

న్యూఢిల్లీ,ఆగస్ట్15 భారత్‌కు ప్రపంచస్థాయి నాయకత్వ లక్షణాలు ఉన్నాయని, అన్నిరంగాల్లో దూసుకుపోయే సమర్థత ఉందని ప్రధాని మోదీ అన్నారు. సవాళ్లు స్వీకరించి ముందుకు సాగడం ద్వారా మనమేంటో సత్తా చూసగలమన్నారు. ఎర్రకోట వేదికగా ప్రధాని మోదీ యువత లక్ష్యంగా పలు కార్యక్రమాలను ప్రకటించారు. కోటి మంది యువతకు ఏఐ నైపుణ్యాలలో శిక్షణ ఇస్తామని, పోటీ పరీక్షలకు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ అందిస్తామన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఉన్న ఆర్థిక భారాన్ని తగ్గించడమే.. ఉచిత కోచింగ్ కార్యక్రమ లక్ష్యమని చెప్పారు. అలాగే ప్రస్తుతం దేశంలో జరుగుతోన్న జనగణన గురించి ప్రస్తావించారు. దానిలో యవత చురుగ్గా పాల్గొనాలని మోదీ పిలుపునిచ్చారు.'నేను అందరినీ ఒక ఫేవర్ చేయాలని అడుగుతున్నాను. ఒక గంటా, రెండు గంటల సమయం కేటాయించండి. అది దేశానికి ఎంతో ఉపయోగపడుతుంది. ఆ మాత్రం సమయం దేశాన్ని ఎలా బలోపేతం చేస్తుందా..? అని యువత ఆలోచిస్తూ ఉండొచ్చు.
వారి భాగస్వామ్యంతో ప్రతి ఇంట్లో జనాభా గణనకు ఒక అనుకూల వాతావరణం ఏర్పడేందుకు అవకాశం ఉంటుంది. గణన అంటే లెక్కలన్నీ ఒక దగ్గర రాసుకోవడం కాదు. జనాభా లెక్కల సమయంలో ప్రజలు ఇచ్చే వివరాల ఆధారంగానే జాతీయ విధానాలు, పథకాలు రూపుదిద్దుకుంటాయి. దేశ ప్రగతికి ఆ లెక్కలు సూచీగా ఉంటాయి. అందుకే కచ్చితమైన, స్పష్టమైన సమాచారం ఇవ్వడం అత్యంత కీలకం అని మోదీ పేర్కొన్నారు. అలాగే 'దిమాగీ నక్సల్స్' గురించి మాట్లాడుతూ.. వారిని దేశానికి కొత్త శత్రువులుగా అభివర్ణించారు. 'సంవత్సరాలుగా మావోయిస్టు భావజాలం ఉన్న వ్యక్తులు దేశంలో బలంగా పాతుకుపోయారు. అడవుల్లోని సాయుధ నక్సల్స్‌ను నిర్మూలించి, ఆ సంక్షోభం నుంచి దేశాన్ని విముక్తి చేయడంలో ప్రభుత్వం విజయం సాధించింది. సాయుధ నక్సల్స్ కనుమరుగైనా.. 'దిమాగీ నక్సల్స్' మిగిలి ఉన్నారు. వారు ఒక అవకాశం కోసం ఎదురు చూస్తున్నారు. సమాజాన్ని తప్పుడు మార్గంలోకి లాగడానికి వారు కొత్త ఎత్తుగడలు వేస్తున్నారు. మనం వారిని గుర్తించి.. ఏకాకిని చేయాలని సూచించారు.

## కీలక బాధ్యతగా ఉద్యోగ నియామకాలు

ఏర్పాటు చేస్తున్నామనిత్వరలోనే తెలంగాణ వేదికగా యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ 2026 నిర్వహించ బోతున్నామని చెప్పారు. గోల్కొండకోటలో త్రివర్ణ పతాకం ఎగురవేసిన సిఎం ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. వైద్యరంగంలో ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని, నిమ్స్‌లో 2,000 పడకల నూతన ఆసుపత్రి నిర్మాణంతో పాటు వరంగల్, సనత్‌నగర్, అల్వాల్, ఎల్బీనగర్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు నిర్మిస్తున్నామని తెలిపారు. కొత్తగా 8 మెడికల్ కళాశాలలు, 16 నర్సింగ్ కళాశాలలు, 28 పారామెడికల్ కళాశాలలను అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. దక్షిణ భారతదేశంలోనే తొలి కిడ్నీ ట్రాన్స్‌ప÷-లాంటేషన్ సెంటర్ నిర్వహణ ఇందుకు నిదర్శనమని, ఇప్పటి వరకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 5.18 లక్షల మందికి రూ.2,526 కోట్ల సాయం అందించామని వివరించారు. శాంతిభద్రతల పరిరక్షణలో తెలంగాణ పోలీసులకు సరికొత్త సాంకేతికత, వనరులను అందిస్తున్నామని సీఎం చెప్పారు. సైబర్ నేరాలు, ఆహార కల్తీని



ఎదుర్కొనేందుకు డ్రగ్స్ కంట్రోల్, సైబర్, ఆహార కల్తీ నియంత్రణ లను ఒకే గొడుగు కిందకు తీసుకువసు న్నామని తెలిపారు. ఓఆర్ఆర్‌పై ప్రమాదాలు తగ్గించేందుకు హైవే ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సెంటర్లు, మహిళల భద్రతకు షీ టీమ్స్, పిల్లల అనుకూల న్యాయస్థానాల ఏర్పాటులో తెలంగాణ ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ఉద్యోగుల సంక్షేమం పట్ల శ్రద్ధతో నిర్ణయాలు తీసుకుంటున్నా మని, పీఆర్సీ, పెన్షన్లు, ఎంప÷-లాయీస్ హెల్త్ స్కీమ్ వంటివి అమలు చేస్తున్నామని తెలిపారు.

## నెలాఖరులోగా వెలిగొండ,పోలవరం కెనాళ్ల ప్రారంభం

అమరావతి,ఆగస్ట్14 ఆగస్టు నెలాఖరులోగా వెలిగొండ, పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాళ్లను ప్రారంభించి నీరందిస్తామని ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఈ నెల 17 నుంచి 24వ తేదీ వరకు వెలిగొండ నిర్వాసితులకు పెండింగ్ పరిహారం రూ.600 కోట్లు చెల్లిస్తామని వెల్లడించారు. గొడ్డలి పార్టీ ఐదేళ్లపాటు విధ్వంసం చేసిన ఇరిగేషన్ రంగానికి ప్రస్తుతం పునర్జీవం పోస్తూ ముందుకెళ్తున్నామని మంత్రి పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టులో 77 శాతం పనులు పూర్తయ్యాయని, ఆ ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగానూ తీర్చిదిద్దుతామని మంత్రి నిమ్మల చెప్పారు. పోలవరం నుంచి భద్రాచలం వరకు రివర్ బేస్డ్ పర్యాటకాన్ని అభివృద్ధి చేయాలన్నది సీఎం చంద్రబాబు ఆలోచన అని తెలిపారు. పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్ నీటిని ఈ నెలాఖరులోగా అనకాపల్లికి తీసుకెళ్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కెనాల్ ద్వారా ఉత్తరాంధ్రకు పుష్కలంగా నీరందుతుందని మంత్రి భరోసా ఇచ్చారు. డేటా సెంటర్లు, ఇతర పారిశ్రామిక అవసరాలకు మూడు టీఎంసీల నీటిని లెఫ్ట్ మెయిన్ కెనాల్ ద్వారా అందిస్తే సరిపోతుందని తెలిపారు. రానున్న రోజుల్లోనూ ప్రాధాన్యంగా భావిస్తున్న 36 ప్రాజెక్టులను షెడ్యూల్ ప్రకారం పూర్తి చేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా తాగునీటికి మాత్రమే తొలి ప్రాధాన్యం ఇస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

## ప్రజల అవసరాలు గుర్తించి సంక్షేమ పాలన

ఖమ్మం,ఆగస్ట్1: తెలంగాణ ప్రజల అవసరాలే పరమావధిగా ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ పాలనలో మహిళలు, విద్యార్థులు, రైతులు సహా అన్ని వర్గాలకూ సంక్షేమం అందుతోందని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా
కలెక్టరేట్‌లో తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ సీఎం భట్టి ముఖ్య అతిథిగా హాజరై లబ్దిదారులకు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీ విషయంలో కాలయాపన చేసిందని విమర్శించారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో నకిలీలను పూర్తిగా అరికట్టేందుకు ఈ కొత్త స్మార్ట్ కార్డులలో ఎన్క్రిప్టెడ్ క్యూఆర్ కోడ్, ప్రత్యేక హోలోగ్రామ్, వాటర్ మార్క్, యూవీ లోగో సహా 9 రకాల పటిష్టమైన భద్రతా ఫీచర్లను పొందుపరిచామని భట్టి అన్నారు. ఈ-పాస్ యంత్రాలతో బయోమెట్రిక్ విధానాన్ని అనుసంధానించి రేషన్ పంపిణీలో నూరు శాతం పారదర్శకతను తీసుకువస్తున్నామన్నారు.

ఃష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి ఆహార భద్రత కల్పించడమే లక్ష్యంగా 3.42 కోట్ల మందికి నెలకు 6 కిలోల చొప్పున సన్న బియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నాం. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఈ సరికొత్త డిజిటల్ కార్డులు మంజూరు చేస్తూ,

ఇందిరమ్మ ఇళ్ల ద్వారా సొంతింటి కల సాకారం, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం వంటి పథకాలతో ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే మన ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు.

# బలంగా పనిచేస్తేనే దేశం వేగంగా ముందుకు సాగుతుంది.

స్పష్టంచేశారు. బీఆర్ఎస్ కార్యక్రమాలను మరింత విస్తరిస్తూ కేసీఆర్‌ను మళ్లీ సీఎం చేసుకునే దిశగా పార్టీ శ్రేణులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సబ్బండవర్ణాలను మోసం చేసిన కాంగ్రెస్ దుష్టపాలనను గ్రామగ్రామాన ఎండగడుతామని స్పష్టంచేశారు. దేశంలో తీవ్ర నాయకత్వ లోపం ఉన్నదని, స్వాతంత్ర్యం వచ్చి 80 ఏండ్లు కావస్తున్నా ఇంకా అనేక గ్రామాల్లో కనీస రోడ్లు, విద్యుత్తు, పాఠశాలలు లేకపోవడం విచారకరమని వాపోయారు.
ప్రజలకు అవకాశాలు, రైతులకు భరోసా కల్పిస్తూ అన్ని రాష్ట్రాల సమాన అభివృద్ధే అసలైన దేశభక్తి అని స్పష్టంచేశారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణభవన్‌లో శనివారం కేటీఆర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రాష్ట్ర, దేశ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలకు వ్యక్తిగత, ప్రాంతీయ, భాషా, మత, కుల, రాష్ట్రపరమైన గుర్తింపులు ఎన్ని ఉన్నా అన్నింటికంటే ముందుగా మనమంతా భారతీయులమని, భారతీయత అనే భావమే దేశ ప్రజలందరినీ ఒకటిగా నడిపి స్తున్నదని తేల్చిచెప్పారు. ప్రపంచవ్యాప్తంగా మహాత్మాగాంధీని గొప్పగా గౌరవిస్తుంటే, మనదేశంలో మాత్రం ఆయనను అవమానించేలా, ఆయనను హత్య చేసిన వారిని కీర్తించేలా కొందరు వ్యవహరించడం బాధాకరమని వాపోయారు.

### నేటికీ కనీస సౌకర్యాల్లేవెందుకు?

భారతదేశంలో సహజ వనరులకు కొదువ లేదని, కానీ నేటికీ అనేక గ్రామాల్లో కనీస వసతులు లేవని కేటీఆర్ ఆందోళన వ్యక్తంచేశారు. దేశంలోని నదుల ద్వారా 70 వేల టీఎంసీల నీటి లభ్యత ఉన్నదని, అయినా సాగునీటి కోసం రైతులు, తాగునీటి కోసం ప్రజలు అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. దేశంలోని ప్రతి ఎకరానికి సాగునీరు అందాలని కేసీఆర్ ఆకాంక్షించారని గుర్తుచేశారు. స్వాతంత్ర్యం



వచ్చి ఎనిమిది దశాబ్దాలు గడిచినా దేశంలోని నీటి వనరులను సమర్థంగా ఎలా వినియోగించుకోవాలన్న దానిపై సమగ్ర ప్రణాళిక లేకపోవడం విచారకరమని వాపోయారు.
దేశమంతటా 24 గంటల కరెంట్ సరఫరా చేయగల స్థాపిత విద్యుత్తు సామర్థ్యం ఉన్నా గ్రిడ్ కనెక్టివిటీ లేకపోవడం, పాలకుల చిత్తశుద్ధి కొరవడటంతో కరెంట్ సమస్యలు కొనసాగుతున్నాయని విమర్శించారు.

## రేషన్ కార్డు ఆత్మగౌరవ ప్రతీక

పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందిందని కొనియాడారు. సంగారెడ్డి వేదికగా జరిగిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని లబ్దిదారులకు కార్డులను అందజేశారు. నాయకుడు జగ్గారెడ్డి పర్యవేక్షణలో స్వాతంత్య్ర దినోత్సవం రోజున వేలాదిమంది మహిళల సమక్షంలో ఈ సభ నిర్వహించు కోవడం ఎంతో ఆనందంగా ఉందని ముఖ్యమంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఆశయాలను ఆదర్శంగా తీసుకునే తమ ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీలు వేర్వేరు కాదని, ఆ రెండు పార్టీలు ఒకే నాణెళినికి బొమ్మ, బొరుసు లాంటివని సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఏనాడైనా పేద ప్రజల ఆకలి తీర్చాలని ఆ పార్టీలు ఆలోచించలేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యవేక్షణలో దాదాపు 3 కోట్ల 48 లక్షల మంది ప్రజలకు నాణ్యమైన సన్న బియ్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన బియ్యం దొడ్డుగా ఉండి, మనుషులు తినలేక బర్లకు దాణాగా వేసే పరిస్థితి ఉండేదని, కానీ ఇప్పుడు తాము ఇస్తున్న సన్న బియ్యం ప్రతి పేద కుటుంబానికి కడుపు నింపుతోందని వివరించారు. తెలంగాణలో 1.06 కోట్ల మందికి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అత్యాధునిక సెక్యూరిటీ ఫీచర్లతో వీటిని రూపొందించినట్లు పేర్కొన్నారు. దేశంలో సన్నబియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఈ సందర్భంగా ఆయన ధీమా వ్యక్తం చేశారు. పేదలకు రూ.14,800 కోట్లతో ఉచితంగా సన్నబియ్యం ఇస్తున్నట్లు సీఎం చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వం పదేళ్లపాటు రేషన్ కార్డులు ఇవ్వలేదు. మేం అధికారంలోకి వచ్చాకే ఇవ్వడం ప్రారంభించాం. రేషన్ విషయంలో విప్లవాత్మక మార్పులు తెచ్చాం. గతంలో ఇచ్చిన దొడ్డు బియ్యాన్ని ఎవరూ తినేవారు కాదు.. పైగా పక్కదారి పట్టేవి. పేదల ఆకలి తీర్చేదే ఈ స్మార్ట్ రేషన్ కార్డు. అసలు రేషన్ షాపులు తెచ్చిందే కాంగ్రెస్. పేదలకు కూడు, గూడు, గుడ్డ ఉండాలని ఇందిరమ్మ ఆలోచన చేశారు.

## విద్యుత్ దీపాల అలంకరణతో నగరంకు మరింత శోభ

అమరావతి, ఆగస్టు 14: భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ, సచివాలయ భవనాలను విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ప్రతిబింబించేలా సచివాలయంలోని ఐదు భవనాలను ప్రత్యేక విద్యుత్ దీపాలతో తీర్చిదిద్దారు. అసెంబ్లీ భవనాన్ని సైతం వివిధ రకాల విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించడంతో భవన సముదాయం విద్యుత్ కాంతులతో మిరుమిట్లు గొలుపుతోంది. అసెంబ్లీ, సచివాలయ ప్రాంగణాల్లోని రహదారులకు ఇరువైపులా, సెంట్రల్ పార్కులో వివిధ రంగులతో కూడిన ప్రత్యేక విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. దీంతో మొత్తం ప్రాంగణం విద్యుత్ వెలుగులతో శోభాయమానంగా మారి పండుగ వాతావరణాన్ని తలపిస్తోంది.

# చట్టబద్ధమైన పాలన, పారదర్శక న్యాయమే లక్ష్యం

- ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో వైభవంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- నవభారత నిర్మాణంలో ప్రతి ఒక్కరూ
- భాగస్వాములు కావాలి చీఫ్ జస్టిస్ లీసా గిల్ పిలుపు

అమరావతి,ఆగస్టు15
రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ప్రాంగణంలో భారత దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం అత్యంత ఘణంగా జరిగాయి. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్ ముఖ్య అతిథిగా హాజరై మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్ మాట్లాడుతూ సుదీర్ఘ పోరాటాలు,ఎందరో మహనీయుల ప్రాణ త్యాగాల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని గుర్తుచేశారు.అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా నవభారత నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు.రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను అనుభవిస్తూనే, దేశ పౌరులుగా ప్రాథమిక విధులను అంతే బాధ్యతతో నిర్వర్తించడమే మనం ఆ అమరవీరులకు ఇచ్చే నిజమైన నివాళి అని ఆమె పేర్కొన్నారు.భారత రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ,సమానత్వం,సామాజిక న్యాయ సూత్రాలను కాపాడటంలో న్యాయవ్యవస్థ అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తోందని జస్టిస్ లీసా స్పష్టం చేశారు.సమాజంలో వెనుకబడిన,నిరుపేద, మరియు బలహీన వర్గాల హక్కులకు భంగం వాటిల్లిన ప్రతి సందర్భంలోను కోర్టులు రక్షణ కవచంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. సామాన్యుడికి సైతం అత్యంత తక్కువ ఖర్చుతో పారదర్శకంగా వేగవంతమైన న్యాయం అందించడమే తమ ప్రథమ ప్రాధాన్యతని స్పష్టం చేశారు.చట్టబద్ధమైన పాలనను, రాజ్యాంగ విలువలను నిలబెట్టే ఈబృహత్తర ప్రయాణంలో న్యాయమూర్తులు,బార్ అసోసియేషన్ ప్రతినిధులు, న్యాయవాదులు ఒకరికొకరు సమన్వయంతో అంకిత భావంతో పనిచేయాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్ సూచించారు. ప్రజలకు న్యాయవ్యవస్థపై ఉన్న నమ్మకాన్ని మరింత రెట్టింపు చేసేలా మన సేవలు ఉండాలని పిలుపునిచ్చారు. ఈ ఏడాది 4 లోక్ అదాలత్‌ల ద్వారా ఏకంగా 13,95,017 కేసులను సామరస్యంగా పరిష్కరించామని జస్టిస్ లీసా గిల్ తెలిపారు.కార్యక్రమంలో అదనపు సోలిసిటర్ జనరల్ చల్లా ధనుంజయ్,అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్,ఏపీ బార్ కౌన్సిల్ ఛైర్మన్ ద్వారకానాథ్ రెడ్డి,ఏపీ అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రభునాథ్



వాసిరెడ్డి తదితరులు ఈసందర్భంగా ప్రసంగించారు.ఈవేడుకల్లో హైకోర్టు న్యాయమూర్తులు,రిజిస్ట్రార్ జనరల్, పలువురు రిజిస్ట్రార్లు, బార్ కౌన్సిల్ ప్రతినిధులు,బార్ అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఆకర్షణగా మోడీ వస్త్రధారణ

**బాందనీ తలపాగాతో అకట్టుకున్న ప్రధాని**



న్యూఢిల్లీ,ఆగస్ట్15 80వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఎరుపు రంగుతో కూడిన సాంప్రదాయ రాజస్థానీ ‘బాంధనీ‘ తలపాగాను ధరించి ఆకట్టుకున్నారు. ఈ తలపాగాకు జతగా తెల్లటి కుర్తా, చాక్లెట్ గోధుమరంగు వెస్ట్‌కోట్ జాకెట్ ధరించారు. దేశభక్తిని చాటేలా జేబులో జాతీయ జెండా రంగులైన కాషాయం, తెలుపు, ఆకుపచ్చతో కూడిన ‘పాకెట్ స్క్వేర్‘ను ప్రత్యేకంగా అలంకరించుకున్నారు. రాజస్థాన్, గుజరాత్‌లో బాంధనీ వస్త్ర కళకు ప్రత్యేక గుర్తింపు ఉంది. చిన్న చిన్న వస్త్రాలను దారంతో కట్టి (టై-అండ్-డై) రంగులు అద్దే విధానంలో ఈ డిజైన్లు రూపొందుతాయి. ఆ దారాలు తొలగించిన తర్వాత వస్త్రంపై చుక్కలు, ఆకృతులు కనిపిస్తాయి. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా మోదీ ధరించే తలపాగాలు ఏటా ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. 2025లో ఆయన కాషాయ తలపాగా, తెల్లటి కుర్తాతో ఆకట్టుకున్న సంగతి తెలిసిందే.

## ఒలంపిక్స్‌లో ప్రతి క్రీడలో భారత భాగస్వామ్యం ఉండాల్సిందే

**ఎర్రకోటపై నుంచి క్రీడాకారులకు ప్రధాని మోడీ పిలుపు**



న్యూఢిల్లీ,ఆగస్ట్15: స్వాతంత్య్ర వేడుకల్లో భాగంగా ఎర్రకోట వేదికగా ప్రధాని మోదీ భారత క్రీడా రంగానికి ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని నిర్దేశించారు. 2036లో జరిగే ఒలింపిక్స్‌లో ప్రతి క్రీడలో భారత భాగస్వామ్యం ఉండేలా చూసుకోవాలన్నారు. ఇందులో భాగంగా ప్రతిభ ఉన్న వారిని గుర్తించి, వారికి మెరుగైన శిక్షణ, సౌకర్యాలు అందించేందుకు జాతీయస్థాయిలో టాలెంట్ ఐడెంటిఫికేషన్ ప్రోగ్రామ్‌ను ప్రకటించారు. క్రీడా ప్రపంచంలో భారత్ తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంటోంది. ప్రపంచవేదికలపై మన జాతీయ గీతాన్ని తరచూ వింటుంటాం. మన మువ్వన్నెల జెండా ఎగరవేయడం చూస్తున్నాం. టాప్స్(÷ుజీసణ।బి క్షపూతిఇ ఖనీటతిబీప ÷ుాఇర।ప।) గొప్ప విజయాన్ని సాధించింది. ఖేలో ఇండియా గేమ్స్, యూనివర్సిటీ గేమ్స్, బీచ్ గేమ్స్, వింటర్ గేమ్స్, స్పోర్ట్స్ మెడిసిన్, స్పోర్ట్స్ న్యూట్రిషన్ ఇలా ఏ రంగంలోనైనా భారతదేశం వేగంగా దూసుకుపోతోంది. 2036లో ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇచ్చేందుకు మనం కూడా పోటీపడుతున్నాం. 2030లో కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇస్తున్నాం. ఒలింపిక్స్‌లో దాదాపు 40 క్రీడాంశాలు, సుమారు 350 ఈవెంట్లు ఉంటాయి. అయితే చాలా క్రీడల్లో కనీస అర్హత సాధించలేక పోతున్నందున.. మూడింట రెండొంతుల గేమ్స్‌లో మనం పోటీ కూడా పడలేకపోతున్నాం. 2036లో మనం కనీసం మూడు వంతుల ఈవెంట్లలో పాల్గొనాలని నిర్ణయించుకున్నాం. టాలెంట్ హంట్‌తో దేశంలోని ప్రతిచోట నుంచి 5 నుంచి 15 ఏళ్ల వయసు గల ప్రతిభావంతులను గుర్తిస్తాం. వారు ప్రత్యేక శిక్షణ పొందుతారు‘ అని మోదీ వెల్లడించారు.

## నేడు తెరుచుకోనున్న శబరిమల ఆలయం



తిరువనంతపురం,ఆగస్ట్15: కేరళలోని ప్రసిద్ధ శబరిమల అయ్యప్ప ఆలయం ఆదివారం తెరుచుకోనుంది. చింగం మాస పూజల నిమిత్తం ఆలయాన్ని తెరుస్తున్నామని, భక్తులకు సౌకర్యాలు కలిపించేందుకు ట్రావెన్ కోర్ దేవస్థానం బోర్డ్ (టీడీబీ), కేఎస్ఆర్‌టీసీ తగిన ఏర్పాట్లు చేస్తున్నాయని అధికారులు తెలిపారు. ఆలయ పూజారి కందరారు బ్రహ్మదత్తన్ సమక్షంలో ఆలయ ప్రధాన పూజారి ప్రసాద్ ఇ.డి.ఆదివారం సాయంత్రం 5 గంటలకు ఆలయాన్ని తెరుస్తారని టీడీబీ ఓ ప్రకటనలో తెలిపింది. మలయాళ నూతన సంవత్సర ఆరంభాన్ని పురస్కరించుకొని ఈనెల 17న ఉదయం 5 గంటల నుంచి భక్తులకు దర్శనం కల్పిస్తారు. చింగం మాస పూజలు ముగిశాక ఆగస్టు 21 రాత్రి 10 గంటలకు ఆలయాన్ని మూసివేసి, తిరిగి ఓనం పండుగ పూజల కోసం ఈనెల 24న తెరుస్తారు.

## గోల్కొండ కోటలో త్రివర్ణపతాకం రెపరెప

**తొలిసారి పూర్తిస్థాయి వందేమాతర గీతాలాపన**



హైదరాబాద్,ఆగస్ట్15 గోల్కొండ కోటలో 80వ స్వాతంత్య్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. గోల్కొండ కోటపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందానాన్ని స్వీకరించారు. ఇక, గోల్కొండ కోటపై తొలిసారిగా 'వందేమాతరం' గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా కోట ప్రాంగణం దేశభక్తి నినాదాలతో మార్మోగింది. 80వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ప్రజలందరికీ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్య వేడుకలు ప్రజల్లో నూతన ఉత్సాహం, చైతన్యం నింపాలన్నారు. అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణానికి కొత్త ఊపునివ్వాలని ఆకాంక్షించారు. స్వాతంత్య సమరయోధుల త్యాగాలను స్మరించు కోవాలని పిలుపునిచ్చారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడుతూ దేశభక్తి, పరస్పర గౌరవం పెంపొందించాలని అన్నారు. అసమానతలు లేని శాంతియుత, సౌభ్రాతృత్వ భారతదేశాన్ని నిర్మించాలని తెలిపారు. సమరయోధుల త్యాగాలకు అదే నిజమైన నివాళి అని సీఎం వ్యాఖ్యానించారు. సమన్యాయం, సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వంతో 80వ స్వాతంత్య దినోత్సవం జరుపుకోవాలని ఆకాంక్షించారు. నవ భారత నిర్మాణంలో ప్రతి పౌరుడు కర్తవ్యనిష్టతో ముందుకు సాగాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

## ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడి

**పాడైన ఆహార పదార్థాల తయారీ గుర్తింపు**

రంగారెడ్డి,ఆగస్ట్15
:కల్తీ ఆహార తయారీ కేంద్రంపై హెచ్‌ఫాస్ట్, జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ, టాస్క్‌ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా దాడులు చేశారు. జిల్లాలోని బొంగుళూర్‌లో ఫుడ్ ప్రొడక్ట్స్‌పై జరిపిన తనిఖీల్లో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. గడువు ముగిసిన ముడిసరుకులతో ఆహార పదార్థాలను తయారు చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. లేబుల్స్ లేని రసాయన సువాసన ద్రవ్యాలతో నాసిరకం ఆహారాన్ని తయారు చేస్తునట్టు తేలింది. నిర్వాహకులు అత్యంత అపరిశుభ్ర వాతావరణంలో ఆహార పదార్థాలను తయారీ చేస్తున్నట్లు అధికారుల దాడుల్లో బయటపడింది. వ్యాపారంలో లాభాలు రాకపోవడంతో ఈజీ మనీ కోసం అక్రమంగా నాణ్యత లేని ఆహారపదార్థాల తయారీకి ప్లాన్ చేసినట్లు గుర్తించిన అధికారులు.. తనిఖీల అనంతరం యజమాని మహ్మద్ ఖాలీద్, మేనేజర్ సంతోష్ కుమార్‌ను అరెస్ట్ చేశారు. ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడుల్లో దాదాపు 4.07 లక్షల విలువైన ఆహార పదార్థాలు, ముడిసరుకును స్వాధీనం చేసుకున్నారు. ముడిసరుకు గడువు ముగిసిన ఫ్లేవర్లు, కాజు, కొబ్బరి పొడి తదితర పదార్థాలను సీజ్ చేసిన అధికారులు.. నిందితులపై ఆదిభట్ల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

## సాగర్ ఆయకట్టుకు గోదావరి జలాలు

***రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా విడుదల***

***ఎమ్మెల్యే పాయంతో కలసి విడుదల చేసిన మంత్రి తుమ్మల***



భద్రాద్రి కొత్తగూడెం,ఆగస్ట్15 ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు సరిగ్గా లేక పంటల సాగుకు ఇబ్బందులు ఏర్పడ్డాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా గోదావరి జలాలు.. సాగర్ ఆయకట్టుకు భరోసాగా మారిందన్నారు. మారేళ్లపాడు ఎత్తిపోతల పథకాన్ని నెలాఖరులోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నీళ్ల దగ్గర రాజకీయాలు చేస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. రాజీవ్ లింక్ కెనాల్‌కు గోదావరి జలాలను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విడుదల చేశారు. శనివారం అశ్వాపురం మండలం సీతారామ పంప్ హౌస్ వద్ద మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.. మోటార్ స్విచ్ ఆన్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రైతులు ఎవరూ కూడా దిగులు పడొద్దని.. మీ భూముల్లో పైప్‌లైన్ వేసిన మరలా పూడ్చి ఇస్తామని మంత్రి చెప్పారు. యధావిధిగా మళ్లీ వ్యవసాయం చేసుకోవచ్చని అన్నారు. పినపాకకి నీళ్లు ఇవ్వకుండా ఖమ్మంకి తీసుకెళ్లటం బాధగా ఉందన్నారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా.. ఎవరు ఎటువంటి రాజకీయాలు చేసినా నెలాఖరుకు మారేళ్లపాడు ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

## గ్యాస్ ఈకెవైసికి నేటితో ముగియనున్న గడువు




హైదరాబాద్,ఆగస్ట్15గ్యాస్ వినియోగదారులు తప్పనిసరిగా ఈకేవైసీని చేసుకోవాలని, ఈనెల 16వ తేదీ సాయంత్రంతో గడువు ముగియనుంది. పలు కంపెనీలకు చెందిన గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులు వినియోగదారులకు మెసేజ్‌లు, ఫోన్‌లు చేసి ఈకేవైసీని తప్పనిసరిగా చేసుకోవాలని, లేకుంటే గ్యాస్ రాదని స్పష్టంగా తెలియజేస్తున్నారు.ఇలా చేయకపోతే సబ్సిడీ రద్దవు తుందని, ఆంక్షలు విధించే అవకాశ ముందని పలువురు చర్చించుకుంటున్నారు. దీంతో గ్యాస్ ఏజెన్సీల వద్దకు ఈకేవైసీని చేసుకునేందుకు వినియోగదారులు క్యూకట్టారు. అయితే శనివారం స్వాతంత్య దినోత్సవం, ఆదివారం సెలవులు కావడంతో ప్రజలు సందేహంలో ఉన్నారు.ఏజెన్సీల నిర్వాహకులను వివరణ కోరగా.. శని, ఆదివారం వర్కింగ్ డేగా ఉందని తెలుస్తోందని, పై నుంచి తేదీని పెంచితే సెలవు ఉంటుందని తెలుపుతున్నారు. త్వరితగతిన ఏజెన్సీల వద్దకు వెళ్లి ఈకేవైసీ చేసుకోవాలని పలువురు సూచిస్తున్నారు.

# సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..

ఆగస్టు 15 శేరిలింగంపల్లి:
రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఎం. రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ సీపీ రమేష్ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీస్ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర గీతం "జయ జయహే తెలంగాణ" ఆలపించారు.

ఈ సంధర్భంగా సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్ మాట్లాడుతూ స్వాతంత్ర్యశీ సాధించి 80 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం ప్రతి భారతీయుడికి గర్వకారణమని సీపీ అన్నారు. అనేక దేశాలు స్వాతంత్ర్యం పొందినప్పటికీ రాజ్యాంగ వ్యవస్థ, ప్రజాస్వామ్య విలువలు, చట్టాల అమలులో సమస్యల కారణంగా స్థిరత్వాన్ని సాధించలేకపోయాయని, భారతదేశం మాత్రం బలమైన ప్రజాస్వామ్య, రాజ్యాంగ వ్యవస్థతో 80 ఏళ్లుగా స్థిరంగా ముందుకు సాగుతోందని తెలిపారు. దేశం సాధించిన ప్రగతికి ప్రతి భారతీయుడు గర్వపడాలని అన్నారు.ప్రపంచవ్యాప్తంగా వస్తున్న ఆర్థిక, భౌగోళిక, వాణిజ్య, సాంకేతిక మార్పులు, అంతర్జాతీయ సవాళ్లను భారత్ సమర్థంగా ఎదుర్కొంటూ స్వయం సమృద్ధి దిశగా వేగంగా అభివృద్ధి చెందుతోందని సీపీ తెలిపారు. హైదరాబాద్, తెలంగాణ శాస్త్ర, సాంకేతిక, ఫార్మా రంగాల్లో ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందుతున్నారు . 2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా ప్రపంచంలో ఉన్నత స్థానంలో నిలవాలన్నది మన లక్ష్యమని, ఈ లక్ష్యాన్ని సాధించేందుకు దేశ ఆర్థిక వ్యవస్థ,



పరిశ్రమలు, సాంకేతిక రంగం, ఉపాధి అవకాశాలు మరింత అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజలకు, పరిశ్రమలకు సురక్షితమైన వాతావరణం కల్పించడం ద్వారా అభివృద్ధికి పోలీస్ శాఖ తన వంతు సహకారం అందిస్తుందని, ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం కల సాకారం అవుతుందని సీపీ అన్నారు.

హైదరాబాద్‌లో పరిశ్రమలు, ఐటీ సంస్థలు, ఇతర పెట్టుబడులు పెరగాలంటే శాంతిభద్రతలు కీలకమని, ఈ విషయంలో పోలీసుల పాత్ర ఎంతో ముఖ్యమైనదని సీపీ అన్నారు. ప్రజా కేంద్రిత పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు, పరిశ్రమలకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించేందుకు సైబరాబాద్ పోలీసులు నిరంతరం పనిచేస్తున్నారని తెలిపారు. శాంతిభద్రతలను సమర్థంగా నిర్వహించడం ద్వారా హైదరాబాద్ అభివృద్ధికి, మరిన్ని పెట్టుబడులు రావడానికి పోలీసులు తమ వంతు సహకారం అందిస్తున్నారని చెప్పారు.విధి నిర్వహణలో అత్యుత్తమ సేవలు అందించిన నలుగురు పోలీసు




సిబ్బందికి ఉత్తమ సేవా పతకాలు, మరో 15 మంది పోలీసు సిబ్బందికి సేవా పతకాలను సీపీ అందజేశారు. పతకాలు అందుకున్న వారిని అభినందించి, ఇదే అంకితభావంతో ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. అనంతరం పోలీస్ సిబ్బంది కుటుంబాలకు చెందిన చిన్నారులకు బహుమతులు అందజేసి, వారితో కలిసి సీపీ డా. ఎం. రమేష్ ఫొటోలు దిగారు. చిన్నారులతో ముచ్చటించి వారికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమం లో సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్, సైబరాబాద్ జాయింట్ సీపీ(ట్రాఫిక్) సన్ ప్రీత్ సింగ్, అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, కూకట్పల్లి డీసీపీ రితిరాజ్, కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి, శేరిలింగంపల్లి డీసీపీ సి. హెచ్. శ్రీనివాస్, డీసీపీ స్పెషల్ బ్రాంచ్ వై.వి.ఎస్. సుధీంద్ర, ఎస్ఓటీ డీసీపీ శోభన్ కుమార్, సైబరాబాద్ సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్ ఏడీసీపీలు, ఏసీపీలు, పోలీస్ ఉన్నతాధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## భారతదేశ అభివృద్ధి కోసం మనందరం బాధ్యతగా ఉండాలి

### బబ్బుగూడ బస్తీ అధ్యక్షులు రాజేష్



అభ్యుదయం - కూకట్‌పల్లి నియోజకవర్గం ఆగస్టు 15): మూసాపేట డివిజన్‌లోని బబ్బుగూడ బస్తీ సంక్షేమ సంఘం సభ్యులు, పెద్దలు, పిల్లలు మరియు జీహెచ్ఎంసీ కార్మికులతో కలిసి 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ మాట్లాడుతూ, దేశ అభివృద్ధికి మనందరం బాధ్యతగా వ్యవహరించాలని, ముఖ్యంగా యువత మంచి మార్గంలో నడుస్తూ దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని అన్నారు. రాబోయే తరాలకు గొప్ప విలువలు, ఉన్నత ఆశయాలు కలిగిన నవభారతాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం చిన్నారులకు, బస్తీ వాసులకు స్వీట్లు పంపిణీ చేసి, అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ చప్పట్ల మధ్య కార్యక్రమాన్ని ముగించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ భానుప్రసాద్, జనరల్ సెక్రటరీ సలీం, సురేందర్, మురళీ, బస్తీ సంక్షేమ సంఘం సభ్యులు, పెద్దలు, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ డీజీ స్కూల్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



అభ్యుదయం -- కూకట్‌పల్లి, ఆగస్టు 15:
కేపీహెచ్‌బీ 6వ ఫేజ్‌లోని ఎస్ఆర్ డీజీ స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక మాజీ కార్పొరేటర్ మందాడి శ్రీనివాస్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాఠశాల ప్రిన్సిపాల్ రమ్య గీతతో కలిసి ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వివిధ పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు ముఖ్య అతిథి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.మందాడి శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం కోసం ఎంతో మంది మహనీయులు చేసిన త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.

## సప్తగిరి కాలనీలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



అభ్యుదయం - ఆల్విన్ కాలనీ ( ఆగస్టు 15): ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలోని సప్తగిరి కాలనీలో ఓసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు, బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాలాపనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, ఎందరో మహనీయులు, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందని పేర్కొన్నారు. వారి త్యాగాలను ప్రతి భారతీయుడు ఎల్లప్పుడూ స్మరించుకోవాలని, యువత దేశభక్తి, క్రమశిక్షణతో దేశాభివృద్ధికి తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, మహిళలు, యువకులు, చిన్నారులు పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేశారు.

## స్వరాజ్యాన్ని సాధించిన మహానుభావుల స్ఫూర్తితో ముందుకు సాగాలి దైవజనులు జానుబాబు





కంచికచర్ల ఆగస్టు 15:పెండ్యాల గ్రామంలో యేసు క్రీస్తు ప్రార్థన మందిరం ప్రాంగణమునందు 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. దైవజనులు గోసంగి జానుబాబు జెండాని ఆవిష్కరించి, సందేశం ఇచ్చి మిఠాయిలు పంచిపెట్టారు .జానుబాబు మాట్లాడుతూదేశం కోసం పోరాడిన యోధులు - దేశాన్ని పరిపాలించిన గొప్ప నాయకులనుఎందరో వున్నారు. భారతదేశంలో భిన్నత్వంలో ఏకత్వం లాగా ప్రజలంతా ఉమ్మడిగా కలిసిమెలిసి ఉండాలి విభేదాలు లేకుండా కలిసి ఉమ్మడిగా ముందుకు సాగితేనే అందరికీ మంచి జరుగుతుంది అన్నారు.దేశ ప్రగతి కోసం పోరాడిన మహాత్మా గాంధీ -అంబేద్కర్ లాంటి మహానుభావుల స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. అనంతరంతల్లి లేక తండ్రి లేని పేద విద్యార్థినీ విద్యార్థులకు చెక్కు రూపంలో కొంత ఆర్థిక సహాయము విద్యార్థిని విద్యార్థులు ఐదుగురికి అందజేయడం జరిగింది . అనంతరం ప్రార్థన సమావేశం నిర్వహించి, దేశ క్షేమం కొరకు ప్రార్థించారు. అనంతరం 300 మందికి అన్నదాన కార్యక్రమం (ప్రేమ విందు) ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దైవ సేవకులు నాయకులు విశ్వాసులు పాల్గొన్నారు

## నియోజకవర్గంలో బండి రమేష్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



అభ్యుదయం - కూకట్‌పల్లి:(ఆగస్టు 15): 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.
అల్లాపూర్, మోతీనగర్, ప్రశాంతినగర్, కూకట్‌పల్లి దేశాల్, దయార్‌గూడ, కేపీహెచ్‌బీ రోడ్ నంబర్-1, భారత్‌నగర్ మార్కెట్, కైతలాపూర్‌లోని కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, బాలానగర్, ఓల్డ్ బోయినపల్లి, హస్మత్‌పేట్, కేపీహెచ్‌బీ ఫోరం మాల్ సమీపంలో జరిగిన కార్యక్రమాలకు బండి రమేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకున్నారు. దేశ సమైక్యత, ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని బండి రమేష్ పేర్కొన్నారు. వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బ్లాక్, డివిజన్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్, యువ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మూసాపేటలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



అభ్యుదయం - కూకట్ పల్లి (ఆగస్టు15): - మూసాపేట, కూకట్ పల్లిలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, కామా కార్పొరేషన్ చైర్మన్ శ్రీ బండి రమేష్ హాజరయ్యారు.
చున్ను పాషా ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో బండి రమేష్ జాతీయ జెండాను ఆవిష్కరించి, దేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## ఉత్తమ లెక్చరర్ గా సదానందం



నర్సంపేట ఆగష్టు 15:
ఖానాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ బండారి సదానందం ఉత్తమ లెక్చరర్ గా గా ఎంపికయ్యారు. ఖిలా వరంగల్ ఖుష్ మహల్ వేదికగా నిర్వహించిన స్వాతంత్ర వేడుకల్లో మంత్రి కొండా సురేఖ ఆయనకు అవార్డు ప్రధానం చేశారు. ఉత్తమ విద్యార్థులను తయారు చేయడానికి అహర్నిశలు శ్రమిస్తూ, విద్యార్థులకు అందుబాటులో ఉంటానని వారి విజయమే మా ధ్యేయంగా పనిచేస్తానని భావితరాలకు మంచి నైపుణ్యం కలిగిన విద్యార్థులను అందించుటలో కృషి చేస్తానని సదానందం తెలిపారు.ఈ సందర్భంగా సదానందం ను సహచర అధ్యాపకులు మిత్రులు, శ్రేయోభిలాషులు, విద్యార్థులు, కుటుంబ సభ్యులు అభినందించారు.

## సంపాదకీయం

# హుందాతనం కోల్పోతున్న రాహుల్ !

రాజకీయాల్లో హుందాతనం అవసరం. సమయానుకూలంగా మంచిగా మాట్లాడేలా వ్యవహరించాలి. సమస్యలపై అవగాహన ఉండాలి. అందులోనూ ప్రతిపక్షనేతగా ఉన్న వ్యక్తికి ఇవన్నీ అవసరం. ప్రతిపక్ష నేతగా సమర్థత ఉంటేనే రాణిస్తారు. అధికారంలో ఉన్నప్పుడు ఎలాగైనా చెల్లుతుంది. కానీ ప్రతిపక్షనేతగా రాణించాలంటే ప్రజల్లో తన వ్యక్తిత్వం కూడా పెంచుకోవాల్సి ఉంటుంది. మాటలు, చేతలు అన్నీ హుందాగా ఉండేలా చూసుకోవాల్సి ఉంటుంది. లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ ఈ మధ్య మరీ దిగజారి పోయారు. మాటల్లో హుందాతనం లేదు. చేతల్లో అంతకన్నా లేకుండా పోయింది. సర్కస్‌లో జోకర్‌లా, డ్రామాల్లో విదూషకుడిలా ఆయన ప్రవర్తిస్తున్న తీరు జుగుప్స కలిగిస్తోంది. లోక్‌సభలో మాట్లాడాల్సిన సమయంలో మాట్లాడరు. మాట్లాడితే పస ఉండడం లేదు. సమస్యలపై అవగాహన ఉండడం లేదు. విషయంపై పట్టు ఉండడం లేదు. ఇవన్నీ కలగలిపి రాహుల్ గాంధీ విపక్ష నేతగా పూర్తిగా విఫలం అవుతూ వస్తున్నారు. ఇటీవల వరుసగా పార్లమెంట్ సమావేశాలు దెబ్బతినడానికి ప్రధాన కారణం కూడా రాహుల్ అన్న విషయం మరచిపోరాదు. తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలు ఆయన ఎంతగా దిగజారిపోయారో అనడానికి నిదర్శనంగా నిలిచాయి. ఆలింగనాలే ప్రధాన మంత్రి మోదీ విదేశీ దౌత్యం అంటూ... లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు..ఆయన ఆహార్యం సామాన్యులకు కూడా వెగటు పుట్టించేలా ఉన్నాయి. అహంకారం హద్దులు దాటి రాహుల్ నోరుజారుతున్నారనడానికి ఇంతకన్నా నిదర్శం అక్కర్లేదు. ఇది ఓ రకంగా భారత ప్రతిష్ఠను దిగజార్చేలా ఉంది. ఇలాంటి ప్రతిపక్ష నేతను గతంలో ఎప్పుడూ చూడలేదని రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ చేసిన వ్యాఖ్యలు ముమ్మాటికీ నిజం. ఎందుకంటే భారత దౌత్యంపై రాహుల్ చేసినవి దిగజారుడు వ్యాఖ్యలు చూశాక ఇలాంటి ప్రతిపక్ష నేత ఉన్నందుకు దేశ ప్రజలు సిగ్గుపడాలి. ఆయన ప్రవర్తన ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం. రాహుల్ వ్యాఖ్యలు విదేశాల్లో భారత్ ప్రతిష్ఠను దిగజార్చేలా ఉన్నాయి. ఎందుకంటే రాహుల్ అహంకారంతో చేసిన వ్యాఖ్యలు వ్యవహరించిన తీరు పిచ్చిగా మారుతోందనడానికి చెప్పడానికి సిగ్గుపడాల్సిన పనిలేదు. భావి భారత ప్రధాని అని కాంగ్రెస్ శ్రేణులంతా పొగడుతున్న వేళ..ఆయన భాషను, ఆహార్యాన్ని చూస్తుంటే..ఇతనూ ఒక నేతేనా అన్న సందేహం కలుగక మానదు. ఇలాంటి వారిచేతిలో భారత్ పదిలంగా ఉండగలదా అన్న భయం కలుగుతోంది. భారతదేశాన్ని నడపడానికి సుదీర్ఘ అనుభవం కావాలి. పనికిమాలిన నాటకాలు కాదు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని జోకర్లని పిలవడం, మోడీని, అమిత్ షాలను కట్టగట్టి తిట్టడం పరిధికి మించిన విషయం. రాహుల్ వాడుతోన్న భాష మూర్ఖత్వాన్ని, నిరాశను తెలిజేస్తున్నాయి. ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీని ఉద్దేశించి రాహుల్ చేసిన వ్యాఖ్యలు దిగజారుడు రాజకీయాలకు పరాకాష్టగా చెప్పుకోవాలి. అలాగే విదేశాల్లో వివిధ నేతలతో మోడీ ఆలింగనాలపైనా కువ్యాఖ్యలు చేశారు. నిజానికి ఓ ప్రతిపక్షనేతగా ఉన్న వ్యక్తి విదేశీ నాయకులపై రాజకీయ వ్యాఖ్యలు చేసేటప్పుడు గౌరవప్రదమైన వైఖరి ప్రదర్శించాల్సి ఉంటుంది. తానొక విపక్షనేతను అన్నది మరచి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆయన దిగజారుడు రాజకీయాలకు పారాకాష్టగా చూడాలి. రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర తరవాత ఆయన నాయకత్వం పట్ల ప్రజల్లో కొంత విశ్వసనీయతను పెంపొందించిందనడంలో సందేహం లేదు. ఆ యాత్రతో ఆయన ప్రజల మనిషిగా మారడానికి తపించారు. అయితే సార్వత్రిక ఎన్నికల అనంతరం కాంగ్రెస్‌ను మళ్లీ ఒక కుటుంబ వ్యవస్థగా మార్చేయడంతో భారత్ జోడో యాత్ర నాటి ఆదర్శం లేకుండా పోయింది. ఇప్పుడు జన్‌జి అంటూ మాట్లాడుతున్న రాహుల్ వారికి పార్టీలో అవకాశం ఇవ్వలేక పోయారు. ప్రియాంకగాంధీని వయనాడ్ నుంచి లోక్‌సభకు ఎన్నిక చేయించుకున్నారు. తల్లి సోనియాను రాజ్యసభకు పంపారు. తాను రాయబరేలి నుంచి ఎన్నికయ్యారు. ఇది కుటుంబ పార్టీ అనకుండా ఎలా ఉండగలం. వృద్దనేతలంతా కాంగ్రెస్‌లో పాతుకు పోయారు. యువ నేతలను దరిచేరనీయకుండా చూసుకుంటున్నారు. వీరు జన్‌జీ గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉంది. తాను దక్షిణాదికి ప్రాతినిధ్యం వహిస్తున్నానని, తన సోదరుడు ఉత్తరాదికి ప్రాతినిధ్యం వహిస్తున్నాడని, తద్వారా తాము ఈ సువిశాల దేశాన్ని సమైక్యం చేస్తున్నామని ప్రియాంక చెప్పుకోవడం సిగ్గుచేటు. 2024 సార్వత్రిక ఎన్నికలలో 99 సీట్లు గెలుచుకుని కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా ఆవిర్భవించడంతో రాహుల్ విధేయులు ఆయనను కాబోయే ప్రధానమంత్రి అని కీర్తించడం ప్రారంభించారు. కొందరు మేధావులు, పాత్రికేయులు కూడా ఆ కీర్తనకు వంతపాడుతూ వచ్చారు. రెండు సంవత్సరాల తరువాత ఇప్పుడు వెనుతిరిగి చూస్తే అంత సీన్ రాహుల్‌కు లేదని అనిపిస్తోంది. తాజాగా రాహుల్ చేష్టలు, వ్యాఖ్యలు ఆయనలో నాయకత్వ పటిమ లేదని నిరూపించాయి. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ క్రమంగా వెనుకపడిపోతోంది. కాంగ్రెస్ పతనాన్ని రాహుల్‌గాంధీ నిలువరించలేక పోతున్నారు. ప్రధానమంత్రి పదవి విషయంలో నరేంద్ర మోదీతో పోలిస్తే .. రాహుల్‌లో క్రమశిక్షణ, హుందాతనం, విద్యార్హతలు, నాయకత్వ నైపుణ్యాలు ఎక్కడా కనిపించవు. సమయానుకూలంగా ఏదో ఓ సమస్యపై మాట్లాడడం, విదేశాలకు చెక్కేయడం అలవాటు చేసుకున్నారు. అక్కడా భారత పరువు పోయేలా మాట్లాడడం కూడా అలవాటు చేసుకున్నారు. 'ఓటు చోరీ'పై ఇలాగే చేశారు. ప్రతిపక్ష నేతగా ప్రధాని కన్నా ఎక్కువ కష్టపడాలి. ఎక్కువగా కృషి చేయాలి. యూపీఏ అధికారంలో ఉన్న పది సంవత్సరాలలో రాహుల్ మంత్రిపదవిని చేపట్టేందుకు అంగీకరించలేదు. అయినప్పటికీ పాలనా వైఫల్యాలు లేదా తన సొంత పార్టీని గ్రామస్థాయి నుంచి పటిష్ఠం చేయడంపై దృష్టి పెట్టకుండా ప్రధాన మంత్రిపై వ్యక్తిగత విమర్శలు చేయడం ద్వారా మరింతగా దిగజారిన నేతగా ప్రజల్లో చులకన భావం మూటకట్టుకుంటున్నారు. ఇలాంటి వ్యక్తి నిజసానికి ప్రతిపక్ష నేతగా కూడా పనికిరాడు. ఇక ప్రధానిగా కావాలనుకంటున్న ఇతనికి వందిమాగధులు చేస్తున్న పొగడ్తలతో ఉబ్బిపోవడం తప్ప మరోటి తెలియడం లేదు.

# దేశ భవిష్యత్ ప్రగతికి సరికొత్త దిశానిర్దేశం

- ఆయా రంగాల్లో స్వయంసమృద్ధితో వికసిత భారత్ సాధ్యం
- ఆర్థిక,సామాజిక ఎదుగుదలకు చోదకశక్తి కావడం తథ్యం
- సప్తధార సందేశం ఇచ్చిన ప్రధాని నరేద్ర మోడీ



న్యూఢిల్లీ,ఆగస్ట్15(ఆర్ఎన్ఎ): భారతదేశ 80వ స్వాతంత్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట వేదికగా ప్రధాని నరేంద్ర మోడీ చేసిన ప్రసంగం దేశ భవిష్యత్తు ప్రగతికి సరికొత్త దిశానిర్దేశం చేసింది. 2047 నాటికి 'వికసిత్ భారత్', స్వయంసమృద్ధి సాధించడమే లక్ష్యంగా, దేశాన్ని నడిపించే ఏడు ప్రాథమిక శక్తులను 'సప్తధార' పేరుతో ఆయన ఆవిష్కరించారు. ఈ ఏడు రంగాలు భారతదేశ రాబోయే ఆర్థిక, సామాజిక ఎదుగుదలకు చోదక శక్తులుగా నిలుస్తాయని పేర్కొన్నారు. మొదటి ధార మాన్యుఫ్యాక్చరింగ్. దేశ తదుపరి వృద్ధి దశకు మాన్యుఫ్యాక్చరింగ్ బలమైన పునాదిగా మోడీ అభివర్ణించారు. కేవలం చిన్న విడిభాగాల తయారీకే పరిమితం కాకుండా సంపూర్ణ ఉత్పత్తుల తయారీపై భారత్ దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. ప్రపంచ సరఫరా వ్యవస్థలో భారత్‌ను ఒక కీలక భాగస్వామిగా నిలబెట్టేందుకు ధర, నాణ్యత, విస్తృత స్థాయి ఉత్పత్తి అనే మూడు అంశాలపై తయారీదారులు దృష్టి పెట్టాలని సూచించారు. మన ఉత్పత్తులకు ఆకర్షణీయమైన ప్యాకేజింగ్, ఖచ్చితత్వంతో కూడిన నాణ్యత ఐడెంటిటీగా మారాలని చెప్పారు. సప్తధారలో రెండవది వ్యవసాయం, ఆహార భద్రత. దేశ అభివృద్ధి ప్రయాణంలో వ్యవసాయ రంగ ప్రాధాన్యతను నొక్కి చెప్పిన ప్రధాని, ఆర్థిక వృద్ధిలో ఆహార ఉత్పత్తి, వ్యవసాయం ఎప్పటికీ కేంద్రబిందువులుగా ఉంటాయని స్పష్టం చేశారు. సుదీర్ఘకాల ఆహార భద్రతను నిర్ధారించడానికి వ్యవసాయరంగాన్ని బలోపేతంచేసి, ఉత్పాద కతను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. సాంకేతికత, ఆవిష్కరణలు మూడవ ధారగా అభివర్ణించారు. ప్రపంచం డేటాసెంటర్లు, రోబోటిక్స్, సరికొత్త సాంకేతికతల యుగంలోకి అడుగు పెడుతోందని, ఈ రంగాల్లో భారత్ గ్లోబల్ హబ్‌గా మారాలని పిలుపునిచ్చారు. యుపిఐ విజయం ద్వారా భారత్ తన సాంకేతిక సామర్థ్యాన్ని ఇప్పటికే ప్రపంచానికి నిరూపించిందని, ఇప్పుడు మరింత పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకోవాలని చెప్పారు. అలాగే నెక్స్ట్-జెన్ టెలికమ్యూనికేషన్‌ను వేగవంతం చేస్తూ, స్వదేశీ 6ఉ సాంకేతికతను దేశంలోని మూలమూలకూ తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. నాల్గవ ధారగా మౌలిక వసతులు, 'గతి శక్తి' ద్వారా అనుసంధానాన్ని పెంచడంపై మాట్లాడారు. వ్యాపారాన్ని విస్తరించడానికి, ల్యాజిస్టిక్స్ మెరుగు పరచడానికి, వాణిజ్యాన్ని ప్రోత్సహించడానికి రోడ్లు, హైవేలు, ఎక్స్‌ప్రెస్‌వేల అభివృద్ధి అత్యంత కీలకమని, వాటికి నిరంతరం ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. ఈ వేగవంతమైన కనెక్టివిటీ సరికొత్త ఆర్థిక అవకాశాలను తెరుస్తుందన్నారు.ఐదవ ధారగా 'రక్షా శక్తి' నిలిచింది. రక్షణ రంగంలో దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి, స్వదేశీ తయారీని బలోపేతం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ముఖ్యంగా డ్రోన్లు, కౌంటర్ డ్రోన్ సిస్టమ్స్ వంటి అత్యాధునిక సైనిక సాంకేతికతలపై ఎక్కువ పెట్టుబడులు పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. దేశద్రోహ భద్రతను గట్టిగా ఉంచడానికి ఆత్మనిర్భర్ రక్షణ రంగం ఎంతో అత్యవసరమని తెలిపారు. ఆరవ ధారగా హరిత ఇంధనాన్ని (గ్రీన్ ఎనర్జీ) ప్రధాని గుర్తించారు. పర్యావరణ పరిరక్షణను కాపాడుతూనే భవిష్యత్తు ఇంధన అవసరాలను తీర్చుకోవడానికి క్లీన్ ఎనర్జీ సాంకేతికతల్లో ఆవిష్కరణలు చాలా ముఖ్యం అని చెప్పారు. పునరుత్పాదక ఇంధన రంగాన్ని విస్తరించడానికి, స్వచ్ఛమైన ఇంధన వనరుల వైపు వేగంగా అడుగులు వేయడానికి కృషి చేయాలన్నారు. చివరగా ఏడవ ధారగా భారతదేశం 'సాఫ్ట్ పవర్' ను ప్రధాని ఆవిష్కరించారు. భారత్ సాంస్కృతిక ప్రభావం సరిహద్దులు దాటి విస్తరించిందని చెబుతూ.. యోగా, హస్తకళలు, సినిమాలు, యానిమేషన్, గేమింగ్, డిజిటల్ కంటెంట్, క్రియేటివ్ రంగాలు భారత సాఫ్ట్ పవర్‌కు ప్రధాన స్తంభాలని వెల్లడించారు. భారతదేశ పర్యాటక రంగానికి భారీ అవకాశాలు ఉన్నాయని, విదేశీ పర్యాటకులను ఆకర్షించేందుకు మరింత కృషి చేయాలని కోరారు. జాతీయ పార్కులు, సాంస్కృతిక విశేషాలు, వినోద పరిశ్రమ, వేగంగా విస్తరిస్తున్న 'కాన్సర్ట్ ఎకానమీ' పర్యాటకాన్ని బలోపేతం చేయడానికి, భారత్ గొప్ప వారసత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పడానికి అద్భుతమైన వేదికలని మోడీ స్పష్టం చేశారు. ఈ సప్తధార సంస్కరణలు భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా, 2047 నాటికి దేశాన్ని సంపూర్ణ స్వయంసమృద్ధి కలిగిన వికసిత్ భారత్‌గా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

# టీహెచ్‌డీసీ సొరంగ ప్రమాదం

ఉత్తరాఖండ్,ఆగస్ట్15: చమోలి జిల్లా పిపల్‌కోటిలోని టీహెచ్‌డీసీ సొరంగంలో శుక్రవారం భారీ ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో మృతుల సంఖ్య ఎనిమిదికి చేరింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు బిర్హి నది సమీపంలో కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో నిర్మాణంలో ఉన్న సొరంగంలోకి పెద్దఎత్తున వరదనీరు, శిథిలాలు వచ్చి చేరాయి. ఈ ప్రమాదంలో ఏడుగురు కార్మికులు ప్రాణాలు కోల్పోగా.. మరో ముగ్గురు శిథిలాల కింద చిక్కుకుపోయారు. వారి కోసం సహాయక బృందాలను అధికారులు రంగంలోకి దించారు. భారీగా చేరిన నీరు, శిథిలాలను తొలగిస్తూ.. శనివారం మరో మృతదేహాన్ని వెలికితీశారు. దీంతో మృతుల సంఖ్య ఎనిమిదికి చేరింది. మరోవైపు, శిథిలాల కింద చిక్కుకుపోయిన మరో ఇద్దరి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ఘటనపై ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి స్పందించారు. టీహెచ్‌డీసీ సొరంగంలోకి అకస్మాత్తుగా శిథిలాలు, నీరు చేరడంతో విధుల్లో ఉన్న కార్మికులు చిక్కుకుపోయారని తెలిపారు. ఈ ప్రమాదంలో ఏడుగురు మృతిచెందగా.. చిక్కుకుపోయిన కార్మికుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, ఉత్తరాఖండ్ ప్రభుత్వ జిల్లా యంత్రాంగంతో సహా అన్ని ఏజెన్సీలు పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నాయని ఆయన వెల్లడించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే, ఈ ప్రమాదానికి కచ్చితమైన కారణాన్ని తెలుసుకునేందుకు సమగ్ర దర్యాప్తు జరుగుతోందని సీఎం పుష్కర్ సింగ్ ధామి చెప్పారు. ఏ నిర్మాణ ప్రాజెక్టులోనైనా పని చేసే సిబ్బంది భద్రతే తొలి ప్రాధాన్యంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారమే ఆదేశాలు జారీ చేసినట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

# 370 ఆర్టికల్ రద్దుచేయకుంటే పివోకె కలిసేది

**కాశ్మీర్ సిఎం ఓమర్ అబ్దుల్లా సంచలన వ్యాఖ్యలు**



శ్రీనగర్,ఆగస్ట్15(

పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ పరిస్థితులపై జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా కీలక వ్యాఖ్యలు చేశారు. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక హోదా, రాష్ట్ర హోదాను 2019లో రద్దు చేయకపోయి ఉంటే.. ఇప్పుడు పీవోకే ప్రజలు జమ్మూకశ్మీర్‌లో తిరిగి విలీనం కావాలని కోరుతూ ఉద్యమించేవారని ఆయన అన్నారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా శ్రీనగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఒమర్ అబ్దుల్లా ఈ వ్యాఖ్యలు చేశారు. పీవోకేలో ప్రజాస్వామ్య హక్కుల కోసం ఆందోళన చేస్తున్న ప్రజలపై జరుగుతున్న పరిణామాలు తనను బాధిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. అక్కడ పలువురు ప్రాణాలు కోల్పోగా, మరికొందరు గాయపడి జైలుకు వెళ్లాల్సి వచ్చిందని చెప్పారు. 1947లో పాకిస్థాన్ నుంచి వచ్చిన ఆక్రమణదారులను ఎదుర్కొన్న కశ్మీరీ ప్రజలను ఒమర్ అబ్దుల్లా గుర్తుచేసుకున్నారు. తన తాత, జమ్మూకశ్మీర్ తొలి ప్రధానమంత్రి షేక్ మహ్మద్ అబ్దుల్లా నేతృత్వంలోని కశ్మీరీలు ఆక్రమణదారులను ఎదుర్కొన్నారని చెప్పారు. భారత సైన్యం కశ్మీర్‌కు చేరుకోవడానికి ముందే స్థానిక ప్రజలు తమ ప్రాంతాన్ని రక్షించేందుకు పోరాడారని ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు. 2019లో
జమ్మూకశ్మీర్ రాష్ట్ర హోదా, ప్రత్యేక హోదాను రద్దు చేయకపోయి ఉంటే.. ఈ రోజు పీవోకే ప్రజలు జమ్మూకశ్మీర్‌లో తిరిగి విలీనం కావాలని కోరుతూ ఉద్యమించేవారని అన్నారు. జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో పీవోకేకు సంబంధించిన స్థానాలను ఖాళీగా ఉంచామని, ఏదో ఒక రోజు అవి భర్తీ అవుతాయని ఆశిస్తున్నామని తెలిపారు. జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదాను, ఇతర రాజ్యాంగపరమైన హామీలను పునరుద్ధరించేందుకు తమ ప్రభుత్వం పోరాటం కొనసాగిస్తుందని ఒమర్ అబ్దుల్లా స్పష్టం చేశారు. జమ్మూకశ్మీర్‌ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని చెప్పారు. కాగా, ఒమర్ అబ్దుల్లా వ్యాఖ్యలను జమ్మూకశ్మీర్ బీజేపీ నేత, అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు సునీల్ శర్మ తప్పుపట్టారు. స్వాతంత్య్ర దినోత్సవం వంటి జాతీయ పర్వదినాన్ని రాజకీయ వ్యాఖ్యలకు ఉపయోగించడం బాధ్యతా రాహిత్యమని విమర్శించారు.

## జగ్గారెడ్డి హనుమంతుడి లాంటి వాడు

సిఎం రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు

సంగారెడ్డి,ఆగస్ట్15

జగ్గారెడ్డి లాంటి ప్రజాప్రతినిధిని దూరం చేసుకోవడం ప్రజలు చేసుకున్న దురదృష్టమని సిఎం రేవంత్ అన్నారు. పదవులతో సంబంధం లేకుండా ప్రజల్లో ఉండే నేత జగ్గారెడ్డి అని ప్రశంసించారు. కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా సంగారెడ్డిలో సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన ప్రసంగం ముగించే సమయంలో సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డిపై ప్రశంసలు కురిపించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాముడైతే.. జగ్గారెడ్డి హనుమంతుడులాంటి వారని వ్యాఖ్యానించారు. ఓడిపోయినా ప్రజల మధ్యే జగ్గారెడ్డి తిరుగుతున్నారంటూ ప్రశంసించారు. రూ.వెయ్యి కోట్లు ఇచ్చినా జగ్గారెడ్డి లాంటి నాయకుడు దొరకరు. ఆయన్ను ఓడించడం మీ దురదృష్టం. కుటుంబాన్ని కూడా వదిలేసి ప్రజల కోసం తిరిగే నేత. నాయకులకు మార్కులు వేస్తే.. నాకన్నా మంచి మార్కులు జగ్గారెడ్డికే వస్తాయి.



## రోల్స్-రాయిస్‌తో రిలయన్స్ జట్టు

న్యూఢిల్లీ, ఆగస్టు 14: రిలయన్స్ ఇండస్ట్రీస్..బ్రిటన్‌కు చెందిన ప్రముఖ ఏరో ఇంజిన్ తయారీ దిగ్గజం రోల్స్-రాయిస్ ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ఇరు సంస్థల మధ్య కుదిరిన ఒప్పందంలో భాగంగా స్టెల్త్ యుద్ధ విమాన ప్రాజెక్టైన అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్(ఏఎంసీఏ) కోసం స్వదేశీయ యుద్ధ విమాన ఇంజిన్‌ను సంయుక్తంగా అభివృద్ధి చేయాలని భావిస్తున్నాయి. భారత్‌లో ప్రత్యేకంగా ఒక ఏరోస్పేస్ గ్యాస్ టర్బైన్ కాంప్లెక్స్ ఏర్పాటు చేసే అవకాశాలను ఇరు సంస్థలు పరిశీలిస్తున్నట్టు పేర్కొన్నాయి. ఈ కేంద్రం ద్వారా యుద్ధ విమాన ఇంజిన్ల డిజైన్, అభివృద్ధి, తయారీ, టెస్టింగ్, ఉత్పత్తి నిర్వహణ వంటి అన్ని కార్యకలాపాలను దేశీయంగా చేపట్టాలనే లక్ష్యంగా పెట్టుకున్నాయి.ఈ సందర్భంగా రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనంత్ అంబానీ మాట్లాడుతూ..కీలకమైన సాంకేతికతల్లో స్వయం సమృద్ధి సాధించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు.

# భగ్గుమన్న టోకు ధరల సూచీ



న్యూఢిల్లీ, ఆగస్టు 14: టోకు ధరల సూచీ కూడా రివ్వున ఎగిసింది. చమురు, ఆహార పదార్థాల ధరలు స్వల్పంగా తగ్గినప్పటికీ జూలై నెలకుగాను టోకు ధరల సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం 9.78 శాతంగా నమోదైంది. జూన్ నెలలో నమోదైన 9.87 శాతం కంటే స్వల్పంగా తగ్గినప్పటికీ కిందటేడాదితో పోలిస్తే మాత్రం భారీగా పెరిగింది. గత తొమ్మిది నెలలుగా పెరుగుతూ వచ్చిన టోకు ధరల సూచీ మాత్రం తొలిసారిగా స్వల్పంగా తగ్గడం విశేషం. అయినప్పటికీ గరిష్ఠ స్థాయిలోనే కదలాడుతుండటం సామాన్యుడిని కలవరానికి గురి చేస్తున్నది. చమురు, విద్యుత్, ప్రాథమిక వస్తువులు, తయారీ ప్రొడక్ట్‌ల ధరల సూచీ తగ్గుముఖం పట్టడం వల్లనే టోకు ధరల సూచీ తగ్గిందని కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది. మినరల్స్, ఆహార పదార్థాలు, తయారీ, ఆహారేతర ఉత్పత్తులు, కెమికల్స్ ధరలు తగ్గడం కూడా మరో కారణమని పేర్కొంది.

### తయారీ ఉత్పత్తులు మరింత పైకి

హోల్‌సేల్ చమురు, పవర్ ధరల సూచీ 27.41 శాతం నుంచి 20 శాతానికి తగ్గగా.. ఆహార పదార్థాలు స్వల్పంగా తగ్గి 5.44 శాతానికి పరిమితమైంది. కానీ తయారీ ఉత్పత్తుల ధరల సూచీ మాత్రం 7.48 శాతం నుంచి 8.29 శాతానికి ఎగబాకినట్లు తన నెల సమీక్షలో వాణిజ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది.ఈ వారం మొదట్లో రిటైల్ ధరల సూచీ గణాంకాలు విడుదలయ్యాయి. జూలై నెలకుగాను 4.45 శాతంగా నమోదైంది. ఆహార పదార్థాల గరిష్ఠ ధరల కారణంగా జూన్‌లో 4.38 శాతంగా ఉన్న రిటైల్ ధరల సూచీ ఆ మరుసటి నెలలో భారీగా పెరిగింది. ధరల సూచీ గరిష్ఠ స్థాయికి చేరుకుంటున్నదన్న ముందస్తు అంచనాతో రిజర్వు బ్యాంక్ తన పరపతి సమీక్షలో కీలక వడ్డీరేట్లను యథాతథంగా ఉంచింది. అలాగే ద్రవ్యోల్బణాన్ని 5 శాతంగా అంచనావేసింది. ప్రపంచవ్యాప్తంగా ధరలు పెరిగినప్పటికీ, దేశీయంగా ధరల సూచీ మాత్రం తగ్గుముఖం పట్టిందని బార్‌క్లేస్ తన రీసర్చ్ నోట్‌లో వెల్లడించింది.

### చమురు ధరలు గరిష్ఠ స్థాయిలోనే..

చమురు ధరలు గరిష్ఠస్థాయిలోనే కదలాడుతున్నాయి. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు ప్రారంభమైన ఫిబ్రవరి నుంచి ఇప్పటి వరకు క్రూడాయిల్ ధరలు 100 డాలర్ల స్థాయిలోనే కదలాడాయి. ప్రస్తుతం 70-80 డాలర్ల స్థాయిలో ఉన్నప్పటికీ ఇది కూడా గరిష్ఠ స్థాయేనని విశ్లేషకులు వెల్లడించారు. జూలైలో టోకుధరల సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం స్వల్పంగా మాత్రమే తగ్గింది. ఇది పూర్తిగా ఇంధనం, విద్యుత్ విభాగం కారణంగానే జరిగింది. అదే సమయంలో జూన్‌తో పోలిస్తే మిగిలిన అన్ని విభాగాల ధరల సూచీ మరింత పెరిగింది. ఇది ఆందోళన కలిగిస్తున్నది. ప్రస్తుత నెలలో ధరల సూచీ 9.5 శాతం కంటే తక్కువగా నమోదు అయ్యే అవకాశం ఉన్నది. అయినప్పటికీ, ఈ ఏడాది చివరినాటికి ద్రవ్యోల్బణం అధికంగా ఉండే అవకాశాలు మెండుగావున్నాయి. 2026-27 ఆర్థిక సంవత్సరంలో సగటున 8.5 శాతంగా ఉంటుందని అంచనా.

एनएमडीसी
NMDC

## ఎన్ఎండీసీ లాభం 2,005 కోట్లు

హైదరాబాద్, ఆగస్టు 14: ప్రభుత్వరంగ సంస్థ ఎన్ఎండీసీ ప్రోత్సాహకర ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికానికిగాను రూ.2,005.71 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. కిందటేడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.1,967.46 కోట్ల లాభంతో పోలిస్తే రెండు శాతం వృద్ధిని నమోదు చేసుకున్నది. ఖనిజ అమ్మకాలు భారీగా పెరుగడం వల్లనే లాభాల్లో వృద్ధి నమోదైందని కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ఏప్రిల్-జూన్ మధ్యకాలానికిగాను కంపెనీ ఆదాయం కూడా రూ.7,038.97 కోట్ల నుంచి 1.5 శాతం వృద్ధితో రూ.7,142.54 కోట్లకు చేరుకున్నట్టు బీఎస్ఈకి సమాచారం అందించింది.

దీంట్లో ఇనుప ఖనిజ విక్రయాలతో రూ.6,802 కోట్ల ఆదాయం సమకూరగా, మిగతా ఆదాయం ఇతర మార్గాల ద్వారా లభించినట్టు కంపెనీ సీఎండీ అమితవ ముఖర్జీ తెలిపారు. 2030 నాటికి 100 మిలియన్ టన్నుల ఖనిజ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నట్టు చెప్పారు. మరోవైపు, కర్ణాటకలో సంస్థ ఏర్పాటు చేయతలపెట్టిన 3 మిలియన్ టన్నుల స్టీల్ ప్లాంట్ కోసం రూ.639.61 కోట్ల నిధులను కర్ణాటక ఇండస్ట్రియల్ ఏరియా డెవలప్‌మెంట్ బోర్డుకు చెల్లించింది.

## దీర్ఘకాలం పాటు కండరాల నొప్పులు, వాపులు ఉంటున్నాయా..



కండరాలకు గాయం అవవడం లేదా కండరాలు పట్టేయడం చాలా సాధారణమైన సమస్య. సాధారణంగా విశ్రాంతి, మందులు, ఫిజియోథెరపీతో ఇలాంటి సమస్యలు తగ్గిపోతాయి. అయితే ప్రతి కండరాల నొప్పి లేదా వాపును సాధారణ కండరాల గాయంగానే భావించడం సరైంది కాదు. కొన్నిసార్లు స్పోర్ట్స్ ఇంజ్యూరీ లేదా గాయం తర్వాత వచ్చిన వాపులా కనిపించే సమస్య వెనుక సాఫ్ట్ టిష్యూ సార్కోమా అనే క్యాన్సర్ ఉండే అవకాశం కూడా ఉంటుంది. దీనిని ప్రారంభ దశలో గుర్తించడం చాలా ముఖ్యం. ఎందుకంటే వ్యాధి నిర్ధారణ ఆలస్యమైతే చికిత్స, ఫలితాలపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది. ఇటీవల తొడ భాగంలో చాలాకాలంగా కండరాలు బిగుసుకుపోయినట్లు అనిపిస్తున్న ఓ వ్యక్తి పలువురు వైద్యులను సంప్రదించాడు. స్పోర్ట్స్ మెడిసిన్ నిపుణులను కూడా కలిసినప్పటికీ సమస్యకు స్పష్టమైన కారణం గుర్తించలేకపోయారు. కొంతకాలం పాటు దీనిని సాధారణ కండరాల సమస్యగానే భావించారు. చివరకు ఎండోక్రైనాలజిస్ట్ సూచనతో ఆ వ్యక్తి ఆర్థోపెడిక్ ఆంకాలజిస్ట్‌ను సంప్రదించాడు. అనంతరం నిర్వహించిన ఎంఆర్ఐలో తొడ కండరాల లోపల అసాధారణంగా పెద్ద కణితి ఉన్నట్లు గుర్తించారు. ఇమేజింగ్ సహాయంతో నిర్వహించిన బయాప్సీలో అది సార్కోమాగా నిర్ధారణ అయింది. ఆ తర్వాత రోగికి శస్త్రచికిత్స నిర్వహించగా, ప్రస్తుతం కోలుకుంటున్నట్లు వైద్యులు తెలిపారు.

### లక్షణాలు అందరిలో ఒకేలా ఉండవు..

ఈ ఘటనలో ముఖ్యంగా గుర్తుంచుకోవాల్సిన విషయం ఏంటంటే.. క్యాన్సర్ లక్షణాలు ప్రతి ఒక్కరిలో ఒకే విధంగా కనిపించవు. కొన్నిసార్లు వాటి లక్షణాలు ఇతర సాధారణ సమస్యల మాదిరిగా కనిపిస్తాయి. రోగులు, వైద్యులు కూడా మొదట తీవ్రమైన వ్యాధి కంటే సాధారణ కారణాన్నే అనుమానించడం సహజం. అయితే సమస్య సాధారణ చికిత్సకు స్పందించకుండా కొనసాగుతున్నప్పుడు మరింత లోతైన పరీక్షలు చేయడం అవసరం. ప్రారంభ దశలో హెచ్చరిక సంకేతాలను గుర్తించడం ద్వారా సకాలంలో చికిత్స ప్రారంభించే అవకాశం ఉంటుంది. సాధారణ కండరాల గాయం లేదా స్ట్రెయిన్ సాధారణంగా గాయం జరిగిన వెంటనే నొప్పిని కలిగిస్తుంది. చికిత్స, విశ్రాంతితో నొప్పి క్రమంగా తగ్గుతూ ఉంటుంది. కోలుకోవడానికి కొంత సమయం పట్టినా సాధారణంగా లక్షణాలు ఒక నిర్దిష్ట విధానంలో మెరుగుపడతాయి. ఇలాంటి గాయాల వల్ల శరీరంలో నిరంతరం ఉండే గడ్డ లేదా వాపు సాధారణంగా కనిపించదు. అలాగే కండరాల నిర్మాణంలో దీర్ఘకాలిక మార్పులు కూడా ఉండవు. సాఫ్ట్ టిష్యూ సార్కోమా మాత్రం భిన్నంగా ప్రవర్తిస్తుంది. ఇది నెమ్మదిగా ప్రారంభమవుతుంది. ప్రారంభ దశలో నొప్పి ఉండదు. అయితే కణితి పరిమాణం పెరుగుతున్న కొద్దీ నొప్పి వస్తుంది. సాధారణ కండరాల గాయం మాదిరిగా తగ్గిపోకుండా వాపు లేదా గడ్డ అలాగే ఉండటంతోపాటు క్రమంగా పరిమాణం పెరుగుతూ ఉంటుంది.



## వెల్లుల్లి అమృతంతో సమానమని ఆయుర్వేదం చెబుతుంది..

వెల్లుల్లి తో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. వెల్లుల్లి అమృతంతో సమానమని ఆయుర్వేదం చెబుతోంది. కాశ్యపసంహిత వైద్యగ్రంథంలో వెల్లుల్లికి సంబంధించి 'లశునకల్పం' అనే అధ్యాయమే ఉన్నది. ఈ మహామూలిక గుండెజబ్బుల కు గొప్ప ఔషధంగా పనిచేస్తుంది. కుష్ఠు సహా అన్ని రకాల చర్మవ్యాధులకు నివారకంగా చెప్పవచ్చు. పక్షవాతం మొదలుకొని నరాల వ్యాధులన్నింటి నుంచి ఉపశమనం కలిగిస్తుంది. విరిగిన ఎముకలతో సహా సమస్త ఎముక వ్యాధులు అన్నింటిని నయం చేయడంలో తోడ్పడుతుంది. లైంగిక సమర్థతను పెంచుతుంది.
మెల్లి అనారోగ్య సమస్యలను తగ్గించి ఆయుష్షును పెంచుతుంది. ఊపిరితిత్తుల్లో పేరిన కఫాన్ని కరిగిస్తుంది. జీర్ణశక్తిని, బలాన్ని, లైంగిక శక్తిని పెంపొందిస్తుంది. ఈ కారణాలవల్లే ఆయుర్వేదం వెల్లుల్లిని అమృతంతో సమానం అన్నది. అంతేకాదు వెల్లుల్లి నోటి దుర్వాసనను తగ్గించి రక్తాన్ని శుద్ధి చేస్తుంది. కొవ్వును నియంత్రిస్తుంది. దంతాలు, కండరాలు, గోళ్లు, వెంట్రుకలు బలపడేలా చేసి శరీర వర్ణాన్ని మెరుగుపరుస్తుంది. రక్తప్రసరణను, నాడీవ్యవస్థను ఉత్తేజితం చేస్తుంది. అలాగే స్త్రీ-పురుషులలో సంతాన వ్యవస్థను బలపరచి సంతానప్రాప్తికి సహాయ పడుతుంది.

వెల్లుల్లితో మేధస్సు పెరుగుతుంది. కంఠస్వరం మెరుగవుతుంది. పాలలో వెల్లుల్లిని ఉడికించి తాగితే ఆస్తమా తగ్గుతుంది. క్షయ, న్యుమోనియాలో కఫాన్ని కరిగించి శ్వాసను సులభం చేస్తుంది. వెల్లుల్లి రసాన్ని వేడి నీటితో తీసుకుంటే ఉబ్బసం, దగ్గు, ఆయాసం తగ్గుతాయి. అయితే వెల్లుల్లిని ఔషధంగా తీసుకున్నప్పుడే దాని ప్రయోజనాలు దక్కుతాయి. అలా కాకుండా అతిగా తీసుకుంటే అనారోగ్యం బారిన పడాల్సి వస్తుంది. రోజుకు రెండు రెబ్బల మోతాదుకు మించకుండా ఉంటేనే ఆరోగ్యానికి మేలు చేస్తుంది. మితిమీరితే ప్రయోజనానికి బదులు హాని కలుగుతుంది
ఇక మాంసంలోని దుర్వాసనను తొలగించేందుకు కూడా వెల్లుల్లి ఉపయోగపడుతుంది. కూరగాయలకు అలాంటి వాసనలేవీ ఉండవు కాబట్టి శాకాహారంలో దీనికి అంత అవసరం లేదని భావించి శ్రోత్రియులు, శుద్ధ శాకాహారులు సాధారణంగా వెల్లుల్లి వాదరు.

## అధిక బరువును తగ్గించడంలో సబ్జా గింజలు మేలు చేస్తాయా..

### నిపుణులు ఏం చెబుతున్నారు..?

అధిక బరువును తగ్గించడంలో సబ్జా గింజలు మేలు చేస్తాయా.. నిపుణులు ఏం చెబుతున్నారు..? గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో ఆహారపు అలవాట్లకు ఎంతో ప్రాధాన్యం ఉంటుంది. ముఖ్యంగా చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్స్ స్థాయిలు పెరగడం గుండె సంబంధిత సమస్యల ముప్పును పెంచుతాయి. ఈ నేపథ్యంలో సహజసిద్ధమైన ఆహార పదార్థాలపై ఆసక్తి పెరుగుతోంది.గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో ఆహారపు అలవాట్లకు ఎంతో ప్రాధాన్యం ఉంటుంది. ముఖ్యంగా చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్స్ స్థాయిలు పెరగడం గుండె సంబంధిత సమస్యల ముప్పును పెంచుతాయి. ఈ నేపథ్యంలో సహజసిద్ధమైన ఆహార పదార్థాలపై ఆసక్తి పెరుగుతోంది. వాటిలో సబ్జా గింజలు కూడా ఒకటి. వీటిలో ఫైబర్, పాలీఫెనాల్స్, యాంటీ ఆక్సిడెంట్లు, మొక్కల ఆధారిత ఒమెగా 3 కొవ్వు ఆమ్లాలు, కాల్షియం, మెగ్నీషియం వంటి పోషకాలు ఉంటాయి. అయితే వీటిని సరైన పద్ధతిలో, మితంగా తీసుకోవడం చాలా ముఖ్యం. సబ్జా గింజలు చిన్నగా, నల్లగా ఉండే గింజలు. నీటిలో నానబెట్టినప్పుడు ఇవి తమ పరిమాణాన్ని పెంచుకుని జెల్ లాంటి పొరను ఏర్పరుచుకుంటాయి. ఈ ప్రత్యేక లక్షణం కారణంగానే ఇవి జీర్ణవ్యవస్థకు, శరీరంలో నీటి సమతుల్యతకు ఉపయోగపడే ఆహార పదార్థంగా ప్రాచుర్యం పొందాయి. భారతీయ పోషకాహార పట్టికల ప్రకారం వీటిలో ఫైబర్‌తోపాటు కాల్షియం, మెగ్నీషియం, ఐరన్, పొటాషియం వంటి ఖనిజాలు కూడా లభిస్తాయి.

### కొలెస్ట్రాల్ నియంత్రణకు ఫైబర్..

సబ్జా గింజల్లో ఉండే అధిక ఫైబర్ కొలెస్ట్రాల్ నియంత్రణలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. నీటిలో నానబెట్టిన తర్వాత ఏర్పడే జెల్ జీర్ణవ్యవస్థలో ఒక రకమైన అవరోధంలా పనిచేసి కొలెస్ట్రాల్ శోషణను తగ్గించడంలో సహాయపడుతుంది. అలాగే శరీరం నుంచి బైల్ యాసిడ్ల విసర్జనకు కూడా ఇది తోడ్పడే అవకాశం ఉంటుంది. ఈ విధంగా క్రమం తప్పకుండా ఫైబర్ అందడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిల్లో మార్పులు వస్తాయి. సబ్జా గింజలు నీటిని పీల్చుకుని అనేక రెట్లు విస్తరిస్తాయి. దీంతో వాటిని తీసుకున్న తర్వాత ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలుగుతుంది. తరచూ స్నాక్స్ తీసుకోవడం తగ్గే అవకాశం ఉంటుంది.





# విజయ్ రణబాలి నుంచి పోస్టర్ విడుదల




స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ నటిస్తున్న భారీ పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'రణబాలి' సినిమా నుంచి మేకర్స్ ఒక పవర్‌ఫుల్ పోస్టర్‌ను విడుదల చేశారు. దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రం 1854-1878 కాలంలో రాయలసీమ నేపథ్యంలో బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా సాగే చారిత్రక పోరాటం ఆధారంగా రూపుదిద్దుకుంటోంది. 'మరపురాని చరిత్రలోని అత్యంత సాహసోపేతమైన అధ్యాయం అనే ట్యాగ్‌లైన్‌తో ఈ పోస్టర్ హైలైట్ అవుతోంది. ఈ పోస్టర్‌లో విజయ్ దేవరకొండ రక్తం, మట్టితో కూడిన యుద్ధ వీరుడి రూపంలో కనిపిస్తున్నారు. ఆయన పొడవుగా ఉన్న

జుట్టు, మీసం, ఒంటిపై గాయాలు ఈ పాత్ర తీవ్రతను తెలియజేస్తున్నాయి. జాతీయ జెండా ఆయన భుజంపై ఒక యోధుడి కవచంలా కప్పబడి ఉంది. దీనికి ఉన్న రక్తపు మరకలు స్వాతంత్ర్య పోరాటంలోని త్యాగాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ఇక ప్రస్తుతం ఇందుకు సంబంధించిన లుక్ వైరల్‌గా మారింది. ఈ చిత్రంలో విజయ్ సరసన రష్మిక మందన్న నటిస్తుండగా, హాలీవుడ్ నటుడు ఆర్నాల్డ్ వోస్లూ (ది మమ్మీ ఫేమ్) కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.




## డిసి సక్సెస్‌తో మైత్రీమూవీ మేకర్స్ విజయోత్సవ వేడుక



టాలెంటెడ్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ ప్రధాన పాత్రలో నటించిన 'డిసి' చిత్రం బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన విజయాన్ని సొంతం చేసుకుని దూసుకుపోతోంది. ఈ సినిమా సాధించిన సంచలన విజయంతో చిత్ర పరిశ్రమలో ప్రశంసల జల్లు కురుస్తోంది. అయితే ఈ సినిమా సాధించిన సక్సెస్ నేపథ్యంలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మోస్ట్ అవేటెడ్ పాన్-ఇండియా ప్రాజెక్ట్ 'ఎఎ23' టీమ్ మరియు ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ అధినేతలు డైరెక్టర్ లోకేష్ కనగరాజ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. 'డిసి' మూవీ బ్లాక్‌బస్టర్ సక్సెస్‌ను పురస్కరించుకుని చిత్ర యూనిట్ ఘనంగా వేడుకలు నిర్వహించింది. ఈ సెలబ్రేషన్స్‌కు సంబంధించిన ప్రత్యేక ఫొటోలను మైత్రి మూవీ మేకర్స్ సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నారు. 'డిసి చిత్రానికి అఖండ విజయం అందించినందుకు అభినందనలు లోకేష్ కనగరాజ్. ఇప్పుడు ఎఎ23 వంతు! అంటూ మైత్రీ రాసుకొచ్చింది. ప్రస్తుతం డీసీ సక్సెస్ మూడ్‌లో ఉన్న లోకీ త్వరలోనే 'ఎఎ23' ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించబోతున్నాడు.

## ఓటిటి బాటపట్టిన చెన్నై లవ్ స్టోరీ



కిరణ్ అబ్బవరం, శ్రీ గౌరీ ప్రియ ప్రధానపాత్రల్లో తెరకెక్కిన చిత్రం 'చెన్నై లవ్‌స్టోరీ' ఓటిటి బాట పట్టింది. రవి నంబూరి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి యూత్‌కు కనెక్ట్ అయింది. ఇప్పుడీ ప్రేమకథ ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. సోనీలివ్ వేదికగా ఆగస్టు 21 నుంచి స్ట్రీమింగ్ కానుంది. తెలుగుతోపాటు హిందీ, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో అందుబాటులోకి రానున్నట్లు సంస్థ అధికారికంగా తెలిపింది. కథేంటంటే..: నివి (శ్రీ గౌరీ ప్రియ) తను ప్రేమించిన అబ్బాయి అజయ్ (త్రిగుణ్)తో కలిసి పెళ్లికి సిద్ధమవుతుంది. కానీ, తీరా ముహూర్త సమయానికి పెళ్లి పీటలెక్కాల్సిన ఆ కుర్రాడు తాను మరో అమ్మాయిని ప్రేమించానని చెప్పి.. బ్రేకప్ చెప్పి వెళ్లిపోతాడు. ఆమెని ఆ బాధ నుంచి బయట పడేసేందుకు మిత్రులు చెన్నైకి తీసుకెళ్లినా ఏ మార్పు రాదు. పైగా ప్రేమ విఫలమైన బాధలో దేవదాసులా మందుకు బానిసవుతుంది. అలాంటి సమయంలో ఆమె ఉంటున్న ఇంట్లోకి స్టీవెన్ శంకర్ (కిరణ్ అబ్బవరం) అడుగు పెడతాడు. అతనొక అనాథ. దర్శకుడవ్వాలన్న ఆశతో చెన్నైలోకి అడుగు పెట్టిన అతనికి.. నివి ఫ్రెండ్స్ గ్యాంగే ఆశ్రయమిస్తారు. మొదట్లో స్టీవెన్ చేసే పనులు నివికి చిరాకు తెప్పించినా.. క్రమంగా అతని మాటలు, చేతలు తనలో మార్పు తెస్తాయి. ఈ క్రమంలోనే బ్రేకప్ బాధ నుంచి బయటపడి.. స్టీవెన్‌కి దగ్గరవుతుంది. మళ్లీ ఆమెలో ప్రేమ చిగురిస్తుంది. మరి ఆ తర్వాత వాళ్లిద్దరి ప్రయాణం ఎలా సాగిందనేది కథ.

## కట్టలు తెంచుకున్న రోమాన్స్ ..హుషారు పిట్టలు !




యువతరమే లక్ష్యంగా తీర్చిదిద్దిన తాజా చిత్రం 'హుషారు పిట్టలు'. ఏషియన్ సురేశ్ ఫిల్మ్స్ లాంటి పెద్ద సంస్థ దీన్ని స్వయంగా విడుదల చేస్తుండటం.. ప్రేక్షకుల దృష్టి ఈ సినిమాపై పడింది. రవి (అన్ష్) టాపర్. టెన్త్‌లో స్కూల్ ఫస్ట్. చదువు తప్ప మరో ధ్యాస లేని ఆ కుర్రాడిని.. ఊళ్లోని బాలు గ్యాంగ్ అశ్లీల వీడియోలు చూపించి చెడగొడుతుంది. దీంతో పుస్తకాల్ని పక్కకు పెట్టేసి అమ్మాయిల్ని పడేసే పనిలో పడతాడు. ఈ క్రమంలోనే అదే ఊరిలో ఉండే చిట్టి (వాసవి గణెళిశన్)ని ఇష్టపడతాడు. అప్పటికే అతనిపై ఆకర్షణతో ఉన్న ఆమె కూడా అతడికి దగ్గరవుతుంది. పరిపక్వత లేని ఆ వయసులో వాళ్లిద్దరూ హద్దులు దాటేస్తారు. ఓరోజు అలా కలిసి ఉండగా తల్లిదండ్రులకు దొరికిపోతారు. మరి ఆ తర్వాత ఏమైంది? తమ పిల్లల్ని అలా చూడకూడని స్థితిలో చూసిన ఆ తల్లిదండ్రులు ఏమైపోయారు? ఆ బాధని గుండెల్లో దాచుకుని ఎలాంటి కఠిన నిర్ణయాలు తీసుకున్నారు? ఓవైపు అమ్మానాన్నల వ్యతిరేకతను.. సమాజం నుంచి ఎదురయ్యే ఛీత్కారాలను ఎదుర్కొంటూ ఆ జంట తమ ప్రేమ కోసం ఏం చేశారు? దాని వల్ల వాళ్ల జీవితాల్లో చోటు చేసుకున్న పరిణామాలేంటి? ఆఖరికి వాళ్లు ఒక్కటయ్యారా.. లేదా? చిన్న వయసులో తెలిసీ తెలియక చేసిన తప్పు వల్ల ఆఖరికి వాళ్ల జీవితాలు ఎలా మారాయి? అన్నది మిగిలిన కథ. ఇది యువతరం లక్ష్యంగా రూపొందిన సినిమా. టీజర్.. ట్రైలర్‌లతోనే ఈ చిత్ర కంటెంట్ ఏంటి? ఎంత బోల్డ్‌గా ఉంటుందనే దానిపై స్పష్టత ఇచ్చేశారు. 'బస్ స్టాప్', 'ఈరోజుల్లో..' లాంటి చిత్రాల ఛాయల్లోనే సాగుతుంది. సినిమాలో సింహభాగం అడల్ట్ కంటెంట్‌తో నవ్వులు పంచి.. ఆఖరిలో ఎమోషనల్ టచ్‌తో చిన్న సందేశం ఇచ్చి ప్రేక్షకుల్ని థియేటర్ నుంచి బయటికి పంపుతుంది. ఇది పిల్లలతో పాటు తల్లిదండ్రులు చూడాల్సిన చిత్రమే అయినప్పటికీ.. ఆ అడల్ట్ కంటెంట్‌ని స్వీకరించే సాహసం చేస్తారా అన్నది సందేహమే. నాయకా నాయికల పాత్రల పరిచయం.. హద్దులు దాటి దగ్గరయ్యేందుకు చేసే ప్రయత్నాలు.. కథలో సంఘర్షణని రగిలించేలా ఉంటాయి.

## సైరాబాను ఫస్ట్ లుక్ విడుదల




హీరో ఆది సాయికుమార్ కథానాయకుడిగా నటిస్తున్న సరికొత్త తెలుగు చిత్రం 'సైరాబాను' ఫస్ట్ లుక్ పోస్టర్‌ను నేడు, స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఆఫీషియల్ గా రిలీజ్ చేశారు. ఈ సినిమాలో ఆది సాయికుమార్ సరసన 'మసూద' చిత్రంతో మంచి గుర్తింపు తెచ్చుకున్న బాంధవి శ్రీధర్ హీరోయిన్‌గా నటిస్తోంది. హాస్య మూవీస్ పతాకంపై ప్రముఖ నిర్మాత రాజేష్ దండా ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుండగా, ఈ చిత్రం ద్వారా ఫణి కృష్ణ సిరికి దర్శకుడిగా తెలుగు చిత్రసీమకు పరిచయం అవుతున్నారు. ఈ సినిమా విభిన్న సంస్కృతుల నేపథ్యంలో సాగే ఒక పవర్‌ఫుల్ అండ్ వైబ్రెంట్ లవ్ స్టోరీగా తెరకెక్కుతోంది. ఔట్ అండ్ ఔట్ కామెడీ, ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామా ఎలిమెంట్స్‌తో రూపొందుతున్న ఈ చిత్రానికి ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ శేఖర్ చంద్ర స్వరాలను అందిస్తున్నారు. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ మూవీకి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే చిత్ర యూనిట్ ప్రకటించనుంది. అయితే పోస్టర్‌లోని నేపథ్యం కథను మరింత ఆసక్తికరంగా మారుస్తోంది. ప్రేమకు ప్రతీకగా నిలుస్తూ పోస్టర్ లుక్ మాత్రం ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఈ సినిమాలో హీరో ఆది సాయికుమార్ పక్కా తెలుగు సాంప్రదాయాలు, పద్ధతులు ఉన్న కుటుంబానికి చెందిన యువకుడిగా నటిస్తున్నారు.